తీన్మార్
తెలుగు దినపత్రిక

# మతం ఒక రక్షణ కవచం

'నా దేశంలో బుద్ధిహీనుల సంత వుంది వారు అమాయక ప్రజలతో కొబ్బరి కాయలోని ఆరోగ్యకరమైన, పౌష్టిక విలువలున్న నీటిని మురికి నీటిలో పోయిస్తారు. నదిలోని మురికి నీటిని పవిత్ర జలంగా నమ్మించి తాగిస్తారు" అని అన్నారు డా. బి.ఆర్. అంబేద్కర్. ప్రపంచ వ్యాప్తంగా నిరంతరం ఎన్నో నేరాలు, ఘోరాలు జరుగుతున్నాయి. ఇందులో చిన్నచితకవి కొన్నయితే, పెద్ద ఎత్తున జరిగేవి మరికొన్ని. ఆకలి తట్టుకోలేకో, పేదరికంలో మగ్గిపోలేకో చేసే చిన్నచిన్న నేరాలకు తప్పక శిక్షలంటాయి. అదే అధికార బలంతోనో, అండదండలతోనో జరిగే వాటికి శిక్షలుండవు. ముఖ్యమంగా మన దేశంలో మతపరంగా, కులపరంగా, వర్గపరంగా విభజింపబడి వున్న చోట అధిక సంఖ్యాకులు ఎలా మోసపోతుంటారో చూద్దాం. జనంలో అధిక సంఖ్యాకులు వీళ్ళే గనక.. జాగ్రత్త పడాల్సిందే వీళ్ళే! మతం నైతిక విలువల్ని పెంచేదే గనక అయితే, ఫాదర్‌లు, పూజారులు, ముల్లాలు చిన్న పిల్లల్ని రేప్ ఎందుకు చేస్తారూ? మత విశ్వాసకులు మానవ బాంబులుగా ఎందుకు తయారవుతారూ? మతం అంటేనే ఊహాజనితం అందులో మరి సత్యానికెక్కడ తావుందీ? అట్లని అబద్ధం చెప్పే హక్కు కూడా మతానికి లేదు. ప్రమాదవశాత్తూ కరెంటు షాక్ కొట్టి మరణించిన యువకుడిని స్వస్థత ప్రార్థనతో తిరిగి 'బతికించాడు' ఒక ఎవాంగ్లిస్ట్ పాల్ దినకరన్ షో రక్తి కట్టించాడు. కాని, అనారోగ్యంతో చనిపోయిన తన తండ్రిని బతికించుకోలేక పోయాడు. క్రీస్తు విగ్రహానికి హృదయం వుండే చోట ఎల్ఇడి లైట్లు కనపడకుండా అమర్చి, మహత్తు కింద మార్చి జనాన్ని మోసం చేస్తున్నారు. పాస్టర్ మిలన్ ముప్పయి పెళ్ళిళ్ళు చేసుకున్నాడు. కొందరిపై అత్యాచారం చేశారు. చివరకు మేకల దొంగతనం చేసులో పట్టుబడ్డాడు. ఈయన తమిళనాడు, తిరునల్వేలి జిల్లా, ఉక్కిరన్ కోట ప్రాంతానికి చెందిన పాస్టర్. ఒక ఎఫ్.బి.డాట్‌కామ్ క్రిస్టియన్ ట్రూతర్స్ యునైటెడ్ వారు ఈ విధంగా ప్రకటించారు. "మీ ఆదాయంలో పెద్ద మొత్తం దేవుడికి ఇమ్మని నేను సూచిస్తాను. దేవుడికి ఇమ్మంటున్నానంటే, అది నా కివ్వమంటున్నానన్న మాట. మల్టీ మిలియన్ డాలర్లతో నేను మరో కొత్త భవనం కొనుక్కొంటానన్న మాట. దైవ విశ్వాసకులు మాత్రం వారి దైనందిన కార్యక్రమాలకు సరిపడనంత డబ్బు లేక ఇబ్బంది పడుతుంటారు. అది వేరే విషయమన్న మాట!" అన్ని మతాల ప్రార్థనా స్థలాలలో ఫ్యాన్లు, కూలర్లు పెట్టడం చూస్తుంటాం. అవి దేవుడికి కాదు, పూజారుల కోసమని అనుకోవచ్చు. కాని ఉత్తర భారతదేశంలోని కొన్ని దేవాలయాలలో దేవుడి విగ్రహాలకు ఉన్ని బట్టలు తొడిగారు. అసలు దేవుడే ఒక భ్రమ అయితే, మళ్ళీ భ్రమలకు చలి పెట్టడాలు, ఉక్కపోతలూనా? గుడ్డితనం వ్యక్తిని మాత్రమే బాధిస్తుంది. గుడ్డి నమ్మకాలు వ్యవస్థను అంధత్వంతో పీడిస్తాయి. ప్రార్థనా స్థలాల ముందు ఆకలితో అడుక్కునే వారికి దేవుడు పట్టెడన్నం పెట్టలేకపోతుంటే ఇక కోట్ల మంది కోర్కెలు ఎలా తీర్చగలడూ? మత ఛాందసం, బూజుపట్టిన భావజాలం మెదడ్లలో నింపుకున్న వారు చేస్తున్న అకృత్యాలు రోజూ కళ్ళ ముందే చూస్తున్నాం. పదిహేడేళ్ళ పెళ్ళి కుమార్తె తను కన్యనే అని తొలి రాత్రి భర్తకు నిరూపించలేకపోయింది. భర్త ఆమెను శోభనం గదిలోనే చంపేశాడు. మనం 21వ శతాబ్దంలోనే వున్నామా? ఎవరు, ఎవరినైనా, ఎక్కడైనా చంపేయగల ఆటవిక సమాజంలో వున్నామా? సన్నగా, పీలగా, బలహీనంగా వుండే ఆ పెళ్ళి కూతురు శోభనం గదిలో తనను తాను రక్షించుకోలేకపోయింది. ఆటలాడే కన్నె పిల్లలకు కన్నెపొర చిరిగిపోవడం సహజం. 'వధూవరులు అగ్నిచుట్టూ ఏడుసార్లు ఎందుకు తిరుగుతారు?' అన్న దానికి వేద సైన్స్ పండితులు ఇచ్చే వివరణ ఇలా వుంటుంది ఒక వృత్తంలో 360 డిగ్రీలుంటాయి. అది 1 నుండి 9 సంఖ్యలలో ఒక్క ఏడుతో తప్ప అన్నింటితో విభజింపబడుతుంది. అందువల్ల అలా ఏడుసార్లు ప్రదక్షిణలు చేయడం వల్ల ఆ జంట విడిపోకుండా' వుంటారని అందులోని గూడార్థమట. మరి అలా హిందూ సంప్రదాయాల ప్రకారం పెండ్లి చేసుకొని కూడా ఎందరో విడిపోతున్నారు కదా? మరి ఈ సూడో సైన్స్ పండితులు దీనికి కారణాలేమైనా చెపుతారా? యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో కొప్పుల రాంరెడ్డి 'కొరుకుడు బాబా' అవతారమెత్తాడు. ఆడామగా అని తేడా లేకుండా రూ 200 ఫీజు తీసుకొని మీదపడి కొరుకుతాడు. తన పంటి గాటు పడితే రోగాలు నయమవుతాయని, సంతానం లేని వారికి సంతానం కలుగుతుందనీ ప్రచారం చేసుకున్నాడు. ఆడవారి ఒళ్ళంతా తడమడం, మగవారిని పడుకోబెట్టి తొక్కడం చేస్తుంటాడు. కొరుకుడు బాబా బాగోతం వీడియోలు తీసిన కొందరు సోషల్ మీడియాలో పెట్టారు. పోలీసులు స్పందించి తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అలాగే మరో మహిళ సుగుణమ్మ కూడా దేవుడు పూనాడని శిగాలు ఊగుతూ వుంటే, జనాన్ని మోసం చేస్తూ వుంటే అరెస్టు చేశారు. అందుకే జనం విద్యావంతులైతే సరిపోదు. వివేకవంతులు కావాలి. విజ్ఞులు చెప్పే విషయాల గూర్చి ఆలోచించుకుంటూ వుండాలి. ప్రఖ్యాత తెలుగు అభ్యుదయ కవి ఆరుద్ర అంటారు " దేవుడి మీద తిరగబడలేని వాడు ప్రజలను మార్చలేడు. ప్రజలను మార్చకపోతే మూఢాచారాలు అంతరించవు. మూఢాచారాలున్నంత కాలం అభ్యుదయం సాధ్యం కాదు!" అని. దైవ భావన ఒక పిచ్చి చెట్టయితే దానికి కాసిన ఫలాలు జోతిష్యం, వాస్తు, శాంతి పూజలు, తాయెత్తులు, కల్వరి నూనెలు వగైరా. వీటి చాటున నేర గాళ్ళు ఎలా రెచ్చిపోతున్నారో నిత్యం మనం చూస్తూనే వున్నాం. బెంగళూరులో జరిగిన ఒక తాజా ఉదాహరణ విద్య ఇరవై నాలుగేళ్ళ బిసిఎ గ్రాడ్యుయేట్. తలిదండ్రులు విడిపోయినందు వల్ల ఒంటరిదైంది. చుట్టూ ఎన్నో సమస్యలతో ప్రశాంతత కరువై టెలివిజన్‌లో జోతిష్యుడి ప్రకటనకు ఆకర్షింపబడి మోసపోయింది. వెళ్ళి ఆ జోతిష్యుణ్ణి కలిస్తే, పూజల కోసం రూ. 15 వేలు తెమ్మన్నాడు. అంతడబ్బు లేదంటే సగమైనా ఇమ్మనాడు. నానాతంటాలు పడి సగం డబ్బు చెల్లించి పూజ చేయించింది. ఎన్ని నెలలైనా ఫలితం కనిపించలేదు. వెళ్ళి డబ్బు తిరిగి ఇవ్వమని కోరింది. ఫలితం వెంటనే కనిపించాలంటే మరో పద్ధతి వుందని చెప్పాడు జోతిష్యుడు. ఒక రాత్రి బ్రాహ్మణుడితో గడపాలని చెప్పాడు. ఆమె ఒప్పుకోక డబ్బు వాపసు కావాలని పట్టుబట్టింది. తర్వాత ఇస్తానని నమ్మించి వెనక్కి పంపించాడు. మరి కొన్ని రోజులకు జోతిష్యుడే అమ్మాయికి ఫోన్ చేసి పిలిచాడు. తన గురువు వచ్చారని ఆయనైతే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతాడని చెప్పి, అమ్మాయిని మరొకతనికి అప్పగించి వెళ్ళిపోయాడు.

# బోగారం గ్రామానికి హైమాస్ట్ లైట్లు బహుకరణ

- రూ.80000/- వెచించి ప్రజలకి వెలుగులు
- స్విచ్ వేసి లైట్ల ప్రారంభం
- చేసిన కూనూరు సాయి కుమార్ గౌడ్



రామన్నపేట, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): మండలంలోని బోగారం గ్రామం వివేకానంద విగ్రహం సెంటర్లో గత కొన్ని సంవత్సరాలుగా వెలుగులు లేకుండా హైమాస్ట్ లైట్లు వృధాగా పడి ఉండటంతో ప్రజల ఇబ్బందులు చూడలేక నేనున్న అని ముందుకు దాత కూనూరు సాయి కుమార్ గౌడ్ వచ్చి రూ.80000/- రూపాయలు వెచించి నాలుగు హైమాస్ట్ లైట్లను బహుకరించారు.




ఈ లైట్లను తానే స్వయంగా కొనుగోలు చేసి బిగింపజెసి బుదవారం సాయంత్రం స్విచ్ ఆన్ చేసి లైట్లు వెలిగించి ప్రారంభించారు. ప్రజల ఇబ్బందులు చూసి గ్రామానికి సహాయ సహకారాలు అందజేసిన సాయి కుమార్ గౌడ్ కి గ్రామస్తులు, యువకులు, ప్రశంసంచి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, కూనూరు నరేష్ గౌడ్, గోగు మధు యాదవ్, జెల్ల శ్రీనివాస్, మేడి ఆంజనేయులు, బైకాని మల్లేష్, ఎస్కే.మోహిన్, కడారి లక్ష్మణ్, శానగొండ గోపాల చారి, మేడి లింగస్వామి, నేరేటి మల్లేష్, రాపోలు, రాపోలు సాంబయ్య, మేడి గంగయ్య, గోగు సత్తయ్య, దూదిమెట్ల బుచ్చయ్య, గోగు ముత్యాలు, మేడి కృష్ణ, చెరుకు శంకరయ్య, బద్దుల శంకరయ్య, కట్టా దశరథ రెడ్డి, గుర్రం ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.






# సర్కార్ బడుల్లో కరువైన మరుగుదొడ్లు

- ఎవ్వరికీ పట్టని విద్యార్థుల గోస
- ప్రభుత్వాలు మారుతున్నా... మారని పాఠశాలలు..?
- రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరకొరా వసతులు
- పట్టించుకోండి సారో.....అంటున్న విద్యార్థులు






రామన్నపేట, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): పాఠశాలలు రేపటి దేశ భవిష్యత్ కి పునాదులు.. విద్యార్థి ప్రాథమిక విలువలు నేర్చుకునేది ఇక్కడే. ప్రభుత్వాలు మారుతున్నా.. విద్యార్థులను తీర్చిదిద్దే పాఠశాలల పరిస్థితులు మాత్రం మారడం లేదు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఉన్నప్పటికీ అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు, తాగునీటి వసతులు కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించినా.. పాఠశాలల దుస్థితి మారడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లా, నకిరేకల్ నియోజికవర్గం రామన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్నమని విద్యార్థులు వాపోతున్నారు. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు అవస్తలు పడుతున్నారు. శుభ్రత లేని పాఠశాల, పందుల బెండదా, బయటి వ్యక్తులు మూత్ర విసర్జన, బయటి వ్యక్తులు బండ్లు పార్కింగ్ చేయడం, డ్రైనేజ్ వ్యవస్థ...ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామ మాత్రంగా నిర్మించిన మరుగు దొడ్ల వలన బయట కూర్చుందామంటే దుర్వాసన వలన కూర్చోలేక పోతున్నామంటున్నారు. పేరుకే ఉన్నత పాఠశాల కానీ... సౌకర్యాలు మాత్రం ఘోరం. ఇప్పటికైనా కలెక్టర్, జిల్లా విద్యాధికారి స్పందిచి సౌకర్యాలు కల్పించగలరని విద్యార్థులు కోరుతున్నారు.



# ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి

పెబ్బేరు, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): పెబ్బేరు పట్టణంలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం శుభాష్ చౌరస్తాలో భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 66వ వర్ధంతి సందర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎండి ఆఫ్రోజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ తొలి విద్య శాఖ మంత్రిగా విద్య అభివృద్ధికి ఎంతో కృషి చేసిన స్వాతంత్ర సమరయోధులు భారత రత్నగా పేరు పొందిన అబుల్ కలాం కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్, ఉప అధ్యక్షుడు జాకీర్, జనరల్ సెక్రెటరీ అరిఫ్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, అమెర్, ఎంఐఎం నాయకులు సమీర్, ఇర్ఫాన్, హాజీ, ఇమ్రాన్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.



# నేడే వేల్పుగొండలో కుస్తీ పోటీలు

టేక్మాల్, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): శ్రీ తుమ్మరేశ్వర స్వామి ఐదు రోజుల ఉత్సవము లో భాగంగా ఆనవైదిగా ప్రతి ఏటా నిర్వహించే కుస్తీ పోటీలను నేడు 23వ తేదీ శుక్రవారం రోజున శ్రీ తుంబుదీశ్వర స్వామి అనుగ్రహంతో గ్రామ పెద్దలు మరియు ప్రజలు పలు యువజన సంఘాల నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం 11:30 నిమిషాలకు కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందనీ ఒక ప్రకటనలో తెలిపారు. కొబ్బరికాయ కుస్తీ మొదలుకొని ఐదు తులాల వెండి కడియం వరకు కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ యువకులు గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు తెలిపారు. కావున వివిధ మండలాల నుంచి వచ్చే మల్ల యోధులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కుస్తీ పోటీల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# మేడారం జాతరలో విషాదం.. గుండెపోటుతో భక్తుడి మృతి



ఏటూరునాగారం, ఫిబ్రవరి 22 : మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చిన ఓ భక్తుడు గుండెపోటుతో మృతిచెందాడు. ఈ సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామానికి చెందిన చింతల కొమురయ్య(68) తన కుటుంబు సభ్యులతో కలిసి మేడారం వచ్చాడు. వీరంతా జంపన్న వాగు అవతలి వైపున విడిది చేశారు. కాగా, గురువారం ఉదయం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు వెంటనే వైద్యశాలకు తరలించారు. అయితే కొమురయ్య మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జాతరలో సంతోషంగా గడుదామని వచ్చిన ఆ కుటుంబం ఇలా అనుకోని దుర్ఘటనతో విషాదంలో మునిగిపోయారు.


# యువతితో అసభ్య ప్రవర్తన.. హెడ్ కానిస్టేబుల్‌పై కేసు నమోదు




నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 22 : నిర్మల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్‌పై కేసు నమోదైనట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు.

నర్సాపూర్ గ్రామానికి చెందిన జగత్‌రాం జిల్లా ప్రభుత్వ దవాఖానలో ఔట్ పోస్టుగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వ దవాఖానలో ఓ యువతితో అసభ్యంగా ప్రవర్తించచాడు. దీంతో బాధిత యువతి హెడ్ కానిస్టేబుల్ తీరుపై బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అతడిపై విచారణ చేపట్టిన అధికారులు గురువారం హెడ్ కానిస్టేబుల్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మంచిర్యాల జిల్లాలో పూలే దంపతుల విగ్రహాలు ధ్వంసం



కోటపల్లి, ఫిబ్రవరి 22 : మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బోరంపల్లి గ్రామం సమీపంలో ఏర్పాటు చేసిన జ్యోతీబా పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలను బుధవారం రాత్రి ధ్వంసం చేశారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టి, గ్రామానికి చెందిన ఉడుత బాపును అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తకుండా, పోలీసులు పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శి మధుకర్ ఫిర్యాదు మేరకు ఉడత బాపును అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

# నెల్విడి లిఫ్ట్ నీళ్లు పారలేదు నిధులు పారినయ్




- ♦ 3200 ఎకరాల సాగుకు బీఆర్ఎస్ సర్కారు దొంగ రికార్డు లెక్కలు
- ♦ అధికారులు నాయకులు కుమ్మక్కై బీడు భూములుగా
- ♦ నెల్విడి లిఫ్ట్ ఎత్తిపోతల పథకం పేరుతో దోపిడి
- ♦ లిఫ్ట్ ఎత్తిపోతల పథకం స్కీములో స్కామ్
- ♦ లిఫ్ట్ పేరుతో కోట్లు ప్రజాధనాన్ని మింగిన అధికారులు నాయకులు
- ♦ నెల్విడి లిఫ్ట్ ఎత్తిపోతల "ఉత్తిపోతలు" పథకం
- ♦ ఒక్క చుక్క నీరు ఎత్తిపోయలేద్ మండల ప్రజలు
- ♦ లిఫ్ట్ పేరుతో రూ.16 కోట్లు వృథా
- ♦ నిధుల దోపిడీ వివరాలను జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలి

దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్టుగా గత బీఆర్ఎస్ సర్కారు కమీషన్ల కక్కుర్తితో 16 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఆవిరి చేశారని మండల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం నెల్విడి లిఫ్ట్ నీళ్లు పారలేదు నిధులు మాత్రం అధికారుల నాయకుల జేబులోకి పోయినాయి. 3200 ఎకరాల సాగు నీళ్ల పారకుండానే నీళ్లు పారినాయని దొంగ రికార్డు లెక్కలు అధికారులు నాయకులు కుమ్మక్కై బీడు భూములుగా మార్చేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల్విడి లిఫ్ట్ నిర్మించి ఎత్తిపోతల పథకంలో భారీగా కమీషన్లు ఎత్తిపోశారని గతంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. నాసిరకం నిర్మాణం అసలు ఈ ఎత్తిపోతల పథకమే వృథా అని చాలామంది అప్పట్లోనే చెప్పారు. అయినప్పటికీ కమీషన్ల కక్కుర్తితో గత ప్రభుత్వం ఈ పథకం ఆగమేఘాల మీద నిర్మించేసిందని గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ పథకం 'ఉత్తిపోతలు'గా మారినట్టే కనిపిస్తోంది. దీని నుంచి ఒక్క చుక్క నీరు కూడా ఎత్తిపోయలేదని మండల ప్రజలు, ప్రజాసంఘాలు, మేధావులు ఆరోపిస్తున్నారు. దీంతో ఈ ఎత్తిపోతల నిరుపయోగంగా మారగా దీనికోసం ఖర్చు చూపించిన రూ.16 కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం బూడిదలో పోసిన పన్నీరు లాగా కలిపినట్టయ్యిందన్న విమర్శలు వస్తున్నాయి. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కుతానంటే ఇదేనేమో! నెల్విడి లిఫ్ట్ ద్వారా కృష్ణమ్మ పోటెత్తి ప్రవహించలేదు. 2006 లో జి.చిన్నారెడ్డి శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన నెల్విడి ఎత్తిపోతల పథకం 3200 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ తో నెల్విడి నర్సింగాపురం కొన్నూరు ద్వారకానగరం గ్రామాల రైతుల ప్రయోజనం కోసం 11 కోట్ల 17 లక్షల విలువ తో పనులు చేపట్టగా 2013 లో మెయిన్ పైపులైన్ పూర్తి చేసి అంచనా విలువ పెరగడంతో పిల్ల కాలవల నిర్మాణం కోసం మళ్ళీ 4 కోట్ల 84 లక్షల వ్యయంతో టెండర్లు పూర్తి చేశారు. 2014 లో తెలంగాణ వచ్చిన తర్వాత 22 డిసెంబర్ 2014 శంఖుస్థాపన చేయగా, నేటికీ వరకు ప్రారంభానికి నోచుకోలేదు కాని గత బిఆర్ఎస్ ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం సాగు చేస్తున్నట్లు చూపిస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపణలు జారీ చేశారు.

గత ప్రభుత్వం కాంట్రాక్టర్ పనులు నాయకులకు అప్పగించడంతో దీనితో అక్కడ మొదలైంది అసలైన నాణ్యత నాసిరకం పైపులతో నాణ్యత లోపించడంతో 84 లీకేజీలతో పథకం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉండిపోయింది. ఈ లోపాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రారంభించకుండానే కాంట్రాక్టర్ కు దొంగ లెక్కలు చేసి బిల్లులు చెల్లించారు. గత ప్రభుత్వ లోపాలను మదనాపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకపోగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి బాగోతాన్ని నిధుల దోపిడీ వివరాలను తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తక్షణమే స్పందించి నెల్విడి లిఫ్ట్ నుంచి 3200 ఎకరాలకు సాగు నీళ్లు అందిస్తానని మాట ఇచ్చారు. ఇప్పటికైనా వనపర్తి జిల్లా కలెక్టర్ అధికారుల నాయకుల అవినీతి బాగోతం విచారణ చేపట్టి ప్రజాధనాన్ని వెలికి తీయాలని మండలం ప్రజలు కోరుతున్నారు.

## చింతల కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ర్యాకల శ్రీను



భువనగిరి టౌన్, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణంలోని దీప్తి హెూటల్ లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, బొకే అందజేసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో చింతల వెంకటేశ్వర్లు రెడ్డి మచ్చలేని మనిషిగా ఉన్నారని, ఏవ్యక్తికి ఆపద వచ్చిన ముందుంటాడని అన్నారు. ఆయన సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు.

## ఘనంగా యాదవుల ఆత్మీయ సమ్మేళనం



అచ్చంపేట, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గంలో యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా అచ్చంపేట శాసనసభ్యులు నల్లమల్ల ముద్దు బిడ్డ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి సన్మాన కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా సాయి నగర్ యాదవులు ఆత్మీయ సమ్మేళనికి పెద్ద ఎత్తున యాదవ ఐక్యత చాటుకుంటూ సన్మాన కార్యక్రమానికి బయలుదేరి సభ ను విజవంతం చేశారు. ఈ కార్యక్రమం లో సాయినగర్ కాంగ్రెస్ లీడర్ లాలూయాదవ్, మరియు మల్లయ్య యాదవ్, సింగపూర్ శ్రీను యాదవ్, అంజి యాదవ్, పెద్దులు యాదవ్, హుస్సేన్ యాదవ్, జితేందర్ దేవేందర్ ఈశ్వర్ యాదవ్, సాయిలు యాదవ్, చంద్రయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మోర్చ అధ్యక్షురాలు వారణాసి కల్పన ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర సమావేశం

**– మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి**

**– భారతదేశ అభివృద్ధి ఒక మోదీ తోనే సాధ్యం**





వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలోని బిజెపి పార్టీ ఆఫీసులో మహిళా మోర్చ అధ్యక్షురాలు వారణాసి కల్పన ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర గురించి మహిళా మోర్చా నాయకురాళ్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు జ్యోతి రమణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు కల్పన మాట్లాడుతూ 2014 నుంచి నరేంద్ర మోదీ మహిళల సంక్షేమం కోసం, దేశ సంక్షేమం కోసం ఎన్నో పథకాలను రూపొందించటం జరిగిందని 370 రద్దు, ట్రిబుల్ తలాక్ రద్దు, సుకన్య సమృద్ధి యోజన, ముద్ర లోన్స్, మరుగుదొడ్ల నిర్మాణం, రోడ్లు, మెట్రో రైలు మరియు కొన్ని దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ప్రతి ఒక్క భారతీయుని కళ రామ మందిర నిర్మాణం మరియు ఎన్నో కార్యక్రమాలను చేపడుతూ భారతదేశాన్ని వికాసిత్ భారత్ గా అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావాలని అందుకోసమే ఈ విజయ సంకల్ప యాత్ర జరుగుతుందని ఈ యాత్ర ఈనెల 24వ తేదీ రోజు వనపర్తి జిల్లాకు వస్తుంది. కాబట్టి యాత్రను విజయవంతం చేయాలని విజయ సంకల్ప యాత్రలో మోడీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని అందుకు అందరం కృషి చేయాలనీ వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు మాజీ కౌన్సిలర్ జ్యోతిరమణా, ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, ప్రధాన కార్యదర్శిలు అశ్విని, రాధ, కవిత, కార్యదర్శి సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన అమ్మాయిలు ఆచూకీ కనుగొన్న పోలీసులు

**– చిన్నపిల్లల అపహరణ కథ సుఖాంతం**

**– వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న వెల్లడి**





వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో ఇద్దరు మహిళల కనుగొన్న పోలీసులు వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న నేతృత్వంలో చిన్నారుల అపహరణ కథ సుఖాంతం అయింది. చిన్నారులను కొంతమంది మహిళా ముఠా గ్యాంగ్ పిల్లలను అపహరించుక పోతున్నట్లు వస్తున్న వదాంతులను తప్పుడు ప్రచారాలను వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న తేటతెల్లం చేశారు. వనపర్తి పట్టణంలోని పాత బజార్ కు చెందిన పావని 12 సంవత్సరాలు తో పాటు పాతకోట ప్రాంతానికి చెందిన మౌలిక 12 సంవత్సరాల వయసుగల బాలికలు ఇటీవల వనపర్తి పట్టణంలో కనిపించకుండా పోవడం పట్ల అనేక అనుమానాలు సోషల్ మీడియాలో వస్తున్న కథనాల వల్ల వనపర్తి జిల్లా కేంద్రంలో చిన్నారులను అపహరించకపోతున్నట్లు ప్రచారం కొనసాగింది సంగతి అందరికీ తెలిసిన విషయమే, కానీ వాస్తవానికి వనపర్తి జిల్లా కేంద్రంలో ఎక్కడ కూడా చిన్నారులను అపహరించకపోయే ముఠా గ్యాంగ్ తిరుగలేదని ఎక్కడ కూడా చిన్నారులు అపహరణకు గురి కాలేదని వనపర్తి టౌన్ ఎస్సై జయన్న తెలిపారు. తప్పుడు కథనాలు తప్పుడు ప్రచారాల వల్ల కొన్ని రోజుల నుంచి చేస్తున్న ప్రచారాలను ఆయన తిప్పి కొట్టారు. ఈ సందర్భంగా జయన్న విలేకరులతో మాట్లాడుతూ వనపర్తి పట్టణానికి చెందిన మౌనిక, పావని ఇద్దరు అమ్మాయిలు సరదా కోసం గతంలో దైవ దర్శనం కోసం శ్రీ రాఘవేంద్ర స్వామి మంత్రాలయం దర్శనానికి వెళ్లి వచ్చిన అనుభవం ఉండడంవల్ల తిరిగి మరోసారి మంత్రాలయానికి వెళ్లడానికి తన స్నేహితురాలు మౌనికతో పావని కలిసి మంత్రాలయానికి దర్శనానికి కుటుంబ సభ్యులకు చెప్పకుండా మంత్రాలయం వెళ్లడం వల్ల అప్పటినుంచి కనిపించకపోవడం వల్ల వనపర్తిలో చిన్న పిల్లలను అపరించకపోతున్నారని ప్రచారం కొనసాగినట్లు ఆయన తెలిపారు. మొత్తం మీద వనపర్తిలో చిన్న పిల్లల అపహరణ సంఘటనను వనపర్తి పోలీసులు చేదించారు, వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న ఇంటి నుంచి, తప్పిపోయిన పావని, మౌనిక ఫోటోతో కూడిన ఒక ప్రకటనను విడుదల చేయడం వల్ల అదే విధంగా సోషల్ మీడియాలో కూడా ఈ విషయం వైరల్ కావడం వల్ల మంత్రాలయంలోని పోలీసులు అక్కడ కనిపించిన ఇద్దరు అమ్మాయిలను అదుపులోకి విచారించగా వనపర్తి జిల్లాకు చెందిన వాళ్లమని అక్కడి పోలీసులకు చెప్పారు. ఈ విషయాన్ని మంత్రాలయం పోలీసులు వనపర్తి పోలీసులకు సమాచారం అందించడంతో వనపర్తి ఎస్ఐ జయన్న హుటాహుటిన తన పోలీసు సిబ్బందిని మంత్రాలయం పంపించి అక్కడ ఉన్న పావని, మౌనికను క్షేమంగా వనపర్తికి చేర్చడంలో ఎస్సై కృషిని పలువురు అభినందిస్తున్నారు. ఇప్పటికైనా వనపర్తి జిల్లా కేంద్రంలో ఇలాంటి సంఘటనలు జరిగినా తప్పుడు ప్రచారం చేయకుండా సోషల్ మీడియాలో పోస్ట్ చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని వనపర్తి ఎస్సై ప్రజలకు పిలుపునిచ్చారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళా మృతి



మృతురాలి ఫైల్ ఫోటో



టేక్మాల్, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మహిళ మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం, ఎల్లంపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలిసులు తెలిపిన ప్రకారం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కొండి అనిత రోజువారిగా మేకలు మేపడానికి వెళ్ళేది. నీళ్ళు తాగడానికి బావి వద్దకు వెళ్లిన అనిత కాలు జారీ బావిలో పడి మునిగిపోయింది. అనిత చాల సేపటివరకు రాకపోవడంతో తోటి మేకల కాపరి బావి వద్దకు వెళ్ళి చూడగా అక్కడ చెప్పులు కనిపించాయి. వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో భర్త శ్రీను గ్రామస్థులు వెతికిన మృతదేహం దొరకలేదు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త శ్రీను ఫిర్యాదు మేరకు టేక్మాల్ పోలీసులు గురువారం ఉదయం అనిత డెడ్ బాడీ నీ బయటకు తీసీ పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## తాడి చెట్టు మీద నుండి కింద పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

**– చికిత్స నిమిత్తం నిమ్స్ కి తరలింపు**


**– వీరి కుటుంబాన్ని ప్రభుత్వమే అనుకోవాలనీ డిమాండ్**



వలిగొండ, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): మండలంలోని జాలు కాలువ గ్రామానికి చెందిన బొడ్డు రాం నర్సయ్య గౌడ్ (58) రోజువారీ కుల వృత్తిలో భాగంగా బుధవారం సాయంత్రం తాడి చెట్టు ఎక్కుతుండగా మధ్యలో కాలు జారీ కింద పడటం తో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న చుట్టుపక్కల వారు హుటాహుటిన హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆసుపత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నది కానీ ఇంటికి పెద్ద దిక్కు అయిన కార్మికుడు, రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం రోడ్డున పడింది. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# కోట్లాది రూపాయల సర్కారు స్థలాలు కబ్జా

**- ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల కబ్జాలు**
**- విలువైన భూములకు ఎసరు, నిర్భయంగా ఆక్రమణల దందా**
**- పట్టించుకోని రెవెన్యూ అధికారులు**
**- ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులే భూకబ్జా దారులకు మద్దతు**
**- ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై,మైనింగ్ నిలుపుధలకై ఆమరణ నిరాహారదీక్ష**
**- అనుమతి కోసం ఎసిపి కి వినతి పత్రం అందజేత**
**- అంబేద్కర్ కమిటి అద్యక్షులు గౌడుకొండ్ల ప్రవీణ్**





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): యాచారం మండలం లో ఉన్నటువంటి ప్రభుత్వ భూముల పరిరక్షణకై, మొండి గౌరెల్లి గ్రామం లో మైనింగ్ నిలుపుధలకై ఆమరణ నిరాహారదీక్ష అనుమతి కోసం అంబేద్కర్ కమిటి అద్యక్షులు గౌడుకొండ్ల ప్రవీణ్ గురువారం రోజు ఇబ్రహీంపట్నం ఏసీపీ కి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతు ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులే భూకబ్జా దారులకు మద్దతు పలకడంతో కోట్లాది రూపాయల సర్కారు స్థలాలు ఇష్టారాజ్యంగా కబ్జా చేస్తు నిర్భయంగా ఆక్రమణల దందా కొనసాగిస్తున్నారని అన్నారు. మొండి గౌరెల్లి గ్రామంలో సర్వే నెంబర్లు 68,127 లలో గల ప్రభుత్వ భూమి లో అక్రమంగా కొంత మంది భూ కబ్జా చేయడం జరిగింది అన్నారు. ఈ విషయంపై రంగారెడ్డి జిల్లా కలెక్టరు కి యాచారం మండల తహశీల్దార్ కి పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదు అన్నారు. అలాగే కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 19 లో మైనింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మైనింగ్ వలన గ్రామంలో అనేక సమస్యలు ఉత్పన్నం కావడంతో పాటు,పంట పొలాలు నాశనం అయ్యే పరిస్థితి ఉంది అన్నారు. ప్రభుత్వ భూమి సర్వే నెం 68,127 లో హద్దులు నిర్మించి, ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన భూ కబ్జాదారులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వ భూమి సర్వే నెం 19 లలో ఏర్పాటు చేసిన మైనింగ్ పనులు ఆపి వాటికి ఉన్న పర్మీషన్ రద్దు చేయాలి అన్నారు. ప్రభుత్వం తరపున తగు చర్యలు తీసుకొని విలువైన ప్రభుత్వ భూములు కబ్జా రాయుళ్ళ నుండి కాపాడాలని, మైనింగ్ వలన గ్రామానికి వచ్చే సమస్యలు తొలగించేందుకు మైనింగ్ అనుమతి రద్దుచేయాలని కొరుకుంటు గ్రామంలో ఆమరణ నిరాహార దీక్ష చేయాలని సంకల్పం చేసుకున్నాను అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామి మృతి

**- పూలమాల వేసి నివాళులు అర్పించిన చెరుకు సుధాకర్ గౌడ్**
**- హాజరైన మండల ఉద్యమకారులు**



రామన్నపేట, ఫిబ్రవరి 22(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామి బుదవారం రోజు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృత దేహానికి తొలితరం మరియు మలితరం తెలంగాణ ఉద్యమకారుడు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ హాజరై పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ 2001 నుండి తెలంగాణ ఉద్యమాన్ని తన భుజాలపై ఎత్తుకొని టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు లక్ష్మాపురం గ్రామం నుండి తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఉద్యమాన్ని ముందుండి నడిపించాడు రామన్నపేట మండలంలో రైలు రోకో కార్యక్రమాలు, వంట వార్పు కార్యక్రమాలు, సడక్ బంద్ కార్యక్రమాలు, తెలంగాణ బంధు కార్యక్రమాలు, జైలు బరో కార్యక్రమాలు, ఎన్నోసార్లు బైండోరైనాడు అయినాడు లక్ష్మాపురం నడిబొడ్డున టెంటు వేసుకొని 40 రోజులు నిరాహార దీక్ష చేశారు. తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన ఇలాంటి తెలంగాణ ఉద్యమకారుడిని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. పార్టీలకు అతీతంగా గడ్డం స్వామి కుటుంబాన్ని ఆదుకోవాలి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్కే చాంద్, మండల నాయకులు నోముల శంకర్, మారోజు అనంత చారి, తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఇబ్రహీంపట్నం ఏసీపీ ని కలిసిన ఎన్ఎస్యుఐ నాయకులు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం ఏసీపీ గా నూతనంగా నియమితులైన కెపివి రాజు ని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ నాయకులు గురువారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఎ సి పి తో పలు విషయాలపై చర్చించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో శాంతి భద్రతలను కాపాడేందుకు ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ తరపున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని అన్నారు. అనంతరం ఎసిపి మాట్లాడుతూ చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారిని కోరారు. ఈ యొక్క కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం ఎన్ ఎస్ యు ఐ మున్సిపల్ అధ్యక్షుడు మహ్మద్ అయాన్, నియోజకవర్గ కార్యదర్శి సాత్విక్, తధితరులు పాల్గొన్నారు.

# కులగణతోనే వర్గీకరణ సాధ్యం



కంటేశ్వర్: కులగణతోనే ఎస్సీ వర్గీకరణ, అన్ని కులాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ సంఘాల రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. మాదిగల జోడో యాత్ర లో భాగంగా గురువారం నిజాంబాద్ నగరంలోని గౌతమ్ నగర్ చౌరస్తాలో మాదిగల జోడోయాత్ర సాగింది. ఈ సందర్భంగా డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ.. కుల గణనా చేయకుండా బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని తద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలలో సుదీర్ఘంగా ఉన్న సమస్యలు అలాగే ఉండిపోయాయని కేవలం కులగననా చేస్తేనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని అన్నారు. ఉత్తర తెలంగాణ ప్రజలు అల్లర్లను మతవిద్వేషాలకు తావునీయకుండా బిజెపి పార్టీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి తీరాలని ఆయన పిలుపునిచ్చారు. కేవలం మాదిగలకు మాయమాటలు చెప్పి మాదిగల ఓట్ల ద్వారానే ఉత్తర తెలంగాణలో బిజెపి పార్టీ అసెంబ్లీ స్థానాలు గెలుచుకుందని మాదగలకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా కమిటీలతో కాలయాపన చేస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ క్రైస్తవ వ్యతిరేకి పార్టీ కేవలం బిజెపి పార్టీనే అని అన్నారు. మాదిగలు బిజెపి పార్టీకి ఓటు వేస్తే ఈసారి కేంద్రంలో అధికారం కోల్పోతున్న ఆ పార్టీ మాదిగల సమస్యలు చెప్పుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ తో ఇబ్బందిగా ఉంటుందని అన్నారు నిజాంబాద్ జిల్లాలో మాదిగల జోడోయాత్ర విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు రేపు పెద్దపల్లి కరీంనగర్లలో మాదిగల చోడో యాత్ర ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా నాయకులు బరికుంటా శ్రీనివాస్ , మాల్యాల గోవర్ధన్,మల్లని శివ,శివకుమార్ విజయ్ కుమార్ మహేందర్, నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బుదాల బాబురావు, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్ద యాదయ్య, ఎం.హెచ్.పి.ఎస్ అధ్యక్షులు మైసా ఉపేందర్,మహా ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగం నరసింహారావు, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ప్రసాద్, మాదిగ యూత్ జెసి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నక్క మహేష్,దేవరకొండ నరేష్, గద్దల రమేష్, జోగు గణేష్, మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల ఆగ్రహం




మేడారం, ఫిబ్రవరి 22: మేడారం జాతరను జాతీయ హెూదా పండుగగా గుర్తించలేమంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బీఆర్ఎస్ నేత సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... బీజేపీకి గిరిజనులపై ప్రేమలేదన్నారు. బీజేపీ కపట ప్రేమ బయటపడిందని మండిపడ్డారు. మేడారంపై బీజేపీ వైఖరి దుర్మార్గమన్నారు. కిషన్ రెడ్డి మూర?ంగా మాట్లాడారని... బీజేపీది ధ్వంద వైఖరి అంటూ విరుచుకుపడ్డారు. మహబూబాబాద్ ఎంపీ కవిత మాట్లాడుతూ.. మేడారానికి జాతీయ హెూదా ఇవ్వాలని పార్లమెంటులో కొట్లాడినమని తెలిపారు. జాతీయ హెూదా ఇస్తే ప్రపంచ గుర్తింపు వస్తుందన్నారు. అమ్మవార్లకు గౌరవం దక్కాలంటే జాతీయ హెూదా ఇవ్వాల్సిందే అని పట్టుబడ్డారు. కాంగ్రెస్ నేత అశోక్ మాట్లాడుతూ... మేడారం జాతరపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితమని మండిపడ్డారు. జాతీయ హెదా అనేది ఇక్కడి ప్రజల చిరకాల డిమాండ్ అన్నారు. ఆదివాసీల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు నిషేధం

**ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలి : కలెక్టర్లు, పోలీసు అధికారులకు సీఎస్ ఆదేశం**



హైదరాబాద్: రాష్ట్రంలో ఈనెల 28 నుంచి వచ్చేనెల 19 వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఆదేశించారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీస్ అధికారులు, విద్యా శాఖాధికారులు, సంబంధిత అధికారులతో బుధవారం ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి సుమారు 9,80,000 మంది విద్యార్థులు హాజరవుతున్నారని చెప్పారు. మొత్తం 1,521 పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఉన్నతాధికారులతో సహా ఏ ఉద్యోగి కూడా సెల్‌ఫోన్‌లను తీసుకెళ్లొద్దనీ, ఆ విధంగా తీసుకెళ్లడాన్ని నిషేధించామని స్పష్టం చేశారు. పరీక్షా ప్రశ్నాపత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లకు లేదా మూల్యాంకన కేంద్రాలకు తీసుకెళ్లేటప్పుడు పటిష్టమైన బందోబస్తు ఉండాలని కోరారు. ఏ విధమైన పరీక్షా పత్రాలు కూడా లీక్ అవ్వకూడదని ముఖ్యమంత్రి పలు మార్లు హెచ్చరించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. పరీక్షా పేపర్ల తరలింపుపై జిల్లా స్థాయిలో సంబంధిత పోలీస్ సూపరింటెండెంట్‌లు, తపాలా శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చేనెల 18 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ రెండో తేదీ వరకు జరుగుతాయని వివరించారు. 5.8 లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారనీ, 2,676 కేంద్రాలలో జరుగుతాయని చెప్పారు. ఈ పరీక్షలను కూడా పటిష్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన ఏర్పాట్లతో ఇంటర్, పదో తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని అధికారులను కోరారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు తగు విధంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్యారోగ్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద తగు ప్రాథమిక చికిత్స ఏర్పాట్లు చేసి ఆశా వర్కర్లు, ఏఎన్ఎం సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎలాంటి చిన్న పొరపాట్లకు తావు లేకుండా పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీజీపీ రవి గుప్తా మాట్లాడుతూ ఇంటర్, పదో తరగతి పరీక్షలను ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు చేపట్టనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బి వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, అడిషనల్ డీజీ సంజరు జైన్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాకులు ఎ కృష్ణారావు, అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# దుర్గం చెరువు రక్షణకు చర్యలు తీసుకోండి

హైదరాబాద్: హైదరాబాద్‌లోని దుర్గం చెరువు రక్షణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆక్రమణలను తొలగించి, మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఒక పత్రికలో వచ్చిన కథనాన్ని న్యాయస్థానం పిల్‌గా పరిగణించి విచారించింది. ఈ క్రమంలో హైకోర్టు గతంలో ఏర్పాటు చేసిన కమిటీ రిపోర్టును బుధవారం చీఫ్ జస్టిస్ అలోక్ అరథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ పరిశీలించింది. చెరువు రక్షణకు కమిటీ చేసిన సిఫార్సులను రెండు దశల్లో అమలు చేసేందుకు జిహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ అధికారులు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించింది. రిపోర్టులను చిత్తశుద్ధితో అమలు చేయాలని, లేదంటే అధికారులను కోర్టుకు పిలిపించి విచారిస్తామని హెచ్చరించింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 29కి వాయిదా వేసింది.

పార్క్ స్థలం ఆక్రమణపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సూటి ప్రశ్న

ఆదిలాబాద్ హౌసింగ్ బోర్డు కాలనీలో పిల్లల క్రీడల కోసం నిర్దేశించిన పార్కు స్థలం ఆక్రమణలకు గురికాకుండా తీసుకున్న చర్యలు చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అన్యాక్రాంతం కావడానికి సహకరించిన అప్పటి మున్సిపల్ కమిషనర్ శైలజను ప్రతివాదిగా చేర్చాలని కోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి రక్షించాలని కోరుతూ 23 మంది పిల్లలు హైకోర్టుకు లేఖ రాశారు.దీనిని సుమోటగా స్వీకరించిన హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. 1970లో ఆదిలాబాద్‌లో బడుగు వర్గాల సంక్షేమం కోసం హౌసింగ్ బోర్డు కాలనీ ఏర్పాటైంది. అందులో 15 ఎకరాలను పిల్లల పార్కు నిమిత్తం కేటాయించారు. ఆభూమిలో 30 గంటల స్థలాన్ని 2004 సమయంలో కొందరు ఆక్రమించుకోగా, ఇటీవల మిగిలిన స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని లేఖలో పేర్కొన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు.

ఆక్రమణదారులకు మున్సిపల్ కమిషనర్ శైలజ సలహాలు ఇస్తున్నారని కూడా వాళ్లు ఆరోపించారు. దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె. అనిల్ కుమార్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. మున్సిపల్ కమిషనర్ శైలజపై ఆరోపణలున్న కారణంగా ఆమెను కూడా ప్రతివాదిగా చేర్చాలని నిర్ణయించింది. దీనిపై ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ శైలజ ప్రస్తుతం ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ గా లేరని చెప్పారు. వాదనల తర్వాత హైకోర్టు, ప్రతివాదులుగా ఉన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి, మున్సిపల్ కమిషనర్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌లకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మార్చి 7వ తేదీకి వాయిదా వేసింది.

# పొత్తులు ఏ రకంగా ఉన్నా..
# అన్ని పార్లమెంట్, అసెంబ్లీలో పోటీకి రెడీ



ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో.. వైసీపీ సింగిల్‌గానే పోటీకి రెడీ అవుతుండగా.. టీడీపీ-జనసేన-బీజేపీ కలిసి వెళ్లే దిశగా చర్చలు సాగుతున్నాయి.. అయితే, పొత్తుల విషయం ఏ రకంగా ఉన్నా బీజేపీ కార్యకర్తలు ఎన్నికలకు సన్నద్ధంగా ఉన్నారు అని తెలిపారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి.. ఏలూరులో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేంద్రం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. "ప్రజాపోరు యాత్ర" ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం అని ప్రకటించారు. మద్యపాన నిషేదం, రైతులకు జరుగుతున్న అన్యాయంపై పోరాటాలు చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్లమెంట్లలను ఐదు క్లస్టర్ గా విభజించి బూత్ స్థాయి కార్యకర్తలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిశా నిర్దేశం చేస్తారని వివరించారు.. ఇక, అన్ని పార్లమెంట్, అసెంబ్లీలో బీజేపీలో పోటీ చేయడానికి సిద్దంగా ఉంది.. పొత్తుల విషయం కేంద్ర నాయకత్వం చూసుకుంటుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు పురంధేశ్వరి. మరోవైపు.. ఐపీఎస్, ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఏపీ చీఫ్ పురంధేశ్వరి సీరియస్ కామెంట్లు చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు దేశం పట్ల, ప్రజల పట్ల అంకిత భావంతో పని చేయాలన్నారు. ఓ రాజకీయ పార్టీకో.. పొలిటికల్ లీడర్లకు అధికారులు అనుకూలంగా ఉండకూడదని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్నికల అధికారులుగా ఉన్న వాళ్లు బాధ్యతతో వ్యవహరించాలని, అధికారులు ప్రజల పట్ల బాధ్యతతో ఉండాలి కానీ.. పార్టీ పట్ల కాదనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు పురందేశ్వరి. తప్పులు చేసే అధికారులు తీరు మార్చుకోకుంటే కేంద్రానికి ఫిర్యాదులు చేస్తామని, ఏపీలో దొంగ ఓట్ల అంశం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇప్పటికే దొంగ ఓట్ల వ్యవహారం కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని, మా ఫిర్యాదుతోనే ఐఏఎస్ అధికారి గిరీషా సహా ఇతర అధికారులను సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. వైసీపీ నేతలు అధికారులు కుమ్మక్కై ఓటర్ల జాబితాలో అవకతవలు చేస్తున్నారని, క్రిమినల్ మైండ్ ఉన్న వాళ్లే ఇంత పెద్ద ఎత్తున ఓటర్ల జాబితాలో అవకతవకలు చేయగలరన్నారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు పురంధేశ్వరి.

# కరవు కాటేసింది.. ఆదుకోండి సారూ



పలమనేరు : కనీసం పెట్టుబడులూ దక్కలేదు. పశుగ్రాసం లేక మూగజీవాలు ఇబ్బందులు పడ్డాయి. చేసేది లేక వాటిని తెగనమ్ముకుని జీవనం సాగించాం. కరవు రైతుల జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. సాయం చేసి ఆదుకోవాలని పలువురు రైతులకు జిల్లాలో కరవు పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం ఎదుట మొర పెట్టుకున్నారు. జిల్లాలోని కరవు పరిస్థితిని అంచనా వేసేందుకు కృష్ణా, గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ సభ్యుడు, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ పి. దేవేంద్రరావు నేతృత్వంలో కేంద్రం బృందం జేసీ శ్రీనివాసులతో కలిసి జిల్లాలో పర్యటించారు. ముందుగా పలమనేరు మండలం గుండ్లపల్లె, శ్రీరంగరాజపురం గ్రామాల్లో వేరుసెనగ పంట నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ఆక్రందన అధికారుల ఎదుట వెలిబుచ్చారు. అనంతరం జేసీ మాట్లాడుతూ కరవు మండలాలుగా ప్రకటించిన పలమనేరు, రామకుప్పం, గంగవరం, రొంపిచెర్లలో భూగర్భ జలమట్టాలు, నీటి లభ్యత తక్కువగా ఉందన్నారు. దానికి అనుగుణంగా రైతులు పంటలు పండిస్తున్నారని చెప్పారు. జిల్లాలో 2023 ఖరీఫ్‌లో 51,266 హెక్టార్లలో వేరుసెనగ సాధారణ సాగు లక్ష్యం కాగా కేవలం 15,038 హెక్టార్లలో సాగైందన్నారు. అందులోనూ చాలా మేర ఎండిపోయినట్లు గుర్తించామని బృందానికి వివరించారు. అనంతరం కేంద్ర బృంద సభ్యులు దేవేంద్రరావు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నివేదిక రూపంలో కేంద్రానికి అందజేస్తామన్నారు. రైతుల ఇబ్బందులు, పంట నష్టంపై సమగ్ర వివరాలు పొందుపరుస్తామని హామీ ఇచ్చారు. శిక్షణ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి ప్రసన్న, జిల్లా వ్యవసాయాధికారి మురళీధర్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ప్రభాకర్, జిల్లా పట్టుపరిశ్రమ అధికారి శోభారాణి పాల్గొన్నారు. నాకున్న 2 ఎకరాల్లో వేరుసెనగ సాగు చేశా. పెట్టుబడి రూ.70 వేలు వచ్చింది. అయితే దిగుబడులు రాకపోవడంతో కేవలం రూ.10 వేలు మాత్రమే చేతికి వచ్చింది. అప్పు తెచ్చి సాగు చేపట్టా. గతంలో దిగుబడిలో విత్తనం కోసం కొంత మేర దాచుకునే వాళ్లం. ఇప్పుడా పరిస్థితి లేదు. పరిహారంతో పాటు, రాయితీ విత్తనాలు అందించాలి.

# పని భారం.. అల్ప వేతనం ఆశాల నిరసన పర్వం



అమలాపురం:గర్భిణులు, బాలింతలు, శిశువుల ఆరోగ్య సంరక్షణతోపాటు అందరూ ఆరోగ్యంగా ఉండాలని అహర్నిశలు కష్టపడుతూ ఇంటింటికీ వెళ్లి నవ్వుతూ పలకరించే ఆశా కార్యకర్తలు పోరుబాట పట్టారు. తమ సమస్యలు పరిష్కరించకుండా వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని నిరసిస్తూ ఆశాలు మహాధర్నా, వంటావార్పు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అమలాపురంలోని కలెక్టరేట్ ఎదురుగా సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం జిల్లా నలుమూలల నుంచి సుమారు వెయ్యిమంది ఆశా కార్యకర్తలు కదం తొక్కారు. ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలు చెప్పినట్లు తమకు కనీస వేతనం కూడా చెల్లించడం లేదని వాపోతున్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పని భారం పెంచిందన్నారు. రూ.10 వేలు ఇస్తున్నామనే పేరుతో 24 గంటలు వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, వైద్యారోగ్య సిబ్బంది చేయాల్సిన అనేక రకాల పనులు తమతోనే చేయిస్తున్నారని బాధపడుతున్నారు. శిక్షణ ఇవ్వకుండా 14 రకాల యాప్‌ల ద్వారా పనిచేయిస్తున్నారన్నారు. ఫోన్లు పనిచేయకపోతే కొత్తవి కొనుక్కుని పనిచేయాలని, లేదంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని, 26 రకాల రికార్డులు రాయాలని హింసిస్తున్నారని, ఎన్‌హెచ్‌ఎం నిబంధనలకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోందని వాపోయారు. ఒత్తిడి తట్టుకోలేక మానసిక ఆందోళనకు గురవుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోకపోవడంతోనే తమ సమస్యలపై పోరుకు సిద్ధమయ్యామని తెలిపారు. కలెక్టరేట్ వద్ద రహదారిపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గేది లేదని, భారీఎత్తున పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. కె.కృష్ణవేణి, దుర్గాప్రసాద్, ఎన్.బలరాం, బి.ఎస్తేర్‌రాణి, సూర్యవతి, సీత, వరలక్ష్మి, రాణి తదితరులు పాల్గొన్నారు. ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి. పనిభారం తగ్గించాలి. రికార్డులు, ఆన్‌లైన్ ఏదో ఒకటే పనిచేయించాలి. సంక్షేమ పథకాలు అమలు చేయాలి. కరోనా కాలంలో మరణించిన ఆశాలకు రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలి. ఏ కారణంతోనైనా ఆశావర్కరు మరణించినా రూ.10 లక్షల గ్రూపు బీమా వర్తింపజేయాలి. ఉద్యోగ విరమణ ప్రయోజనాలు రూ.5 లక్షలు ఇవ్వాలి. 62 ఏళ్ల ఉద్యోగ విరమణ జీవోను వర్తింపజేయాలి.

# కడుపు మండుతుంటే కవ్వింపు చర్యలా?

కాకినాడ- న్యూస్‌టుడే బృందం: సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు రోడ్డెక్కారు... సర్కారు పట్టించుకోవడంలేదనికడుపు మండి మూడు రోజులుగా సమ్మెచేస్తున్నారు.. పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం ప్రత్యామ్నాయం పేరు చెప్పి రెవెన్యూ, ఐసీడీఎస్, సచివాలయ సిబ్బందిని రంగంలోకి దింపేసింది. తాళాలు పగలగొట్టించి మరీ కేంద్రాలు తెరిపించింది.. సుత్తులు, బండరాళ్లు, గునపాలతో వీరు రావడం చూసి నివ్వెరపోవడం స్థానికుల వంతయింది. కొన్నికేంద్రాల వద్ద వైకాపా నాయకులు దగ్గరుండి మరీ తాళాలు బద్దలుకొట్టడం విమర్శలకు తావిచ్చింది. సమ్మెపై ఉక్కుపాదం మోపినా ఆందోళన విరమించేదిలేదని అంగన్‌వాడీ సిబ్బంది స్పష్టంచేశారు. కలెక్టరేట్, ఐసీడీఎస్ పీడీ, తహసీల్దారు కార్యాలయాల ఎదుట దీక్షలు కొనసాగాయి. వీరికి తెదేపా, జనసేన నాయకులు మద్దతు తెలిపారు. మరికొన్నిచోట్ల చిన్నారుల తల్లులు సైతం సంఘీభావం పలికారు. ప్రభుత్వ ఆదేశాలతో రెవెన్యూ, ఐసీడీఎస్, మున్సిపల్, గ్రామ- వార్డు సచివాలయ సిబ్బంది శుక్రవారం తాళాలు పగలగొట్టి అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచారు. కొన్నిచోట్ల అంగన్‌వాడీ కార్యకర్తలతోపాటు తెదేపా, జనసేన నాయకులు ప్రతిఘటించారు.. సమ్మె విఫలం చేయడానికి వైకాపా నాయకులను, కీలక శాఖలను ప్రభుత్వం రంగంలోకి దింపడంపై అభ్యంతరం వ్యక్తమైంది. తాము అద్దెకిచ్చిన



భవనాల తాళాలను పగలగొట్టడం ఏమిటని యజమానులు సైతం నిలదీశారు. తాళ్లరేవు మండలం కోరింగ పంచాయతీ సీతారామపురంలో పంచాయతీ కార్యదర్శి రామరాజు, వైకాపా నాయకులు పెయ్యల శ్రీనివాస్, పెసింగి వర్మ సమక్షంలో ప్రైవేటు వ్యక్తితో అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టించారు. మాధవరాయునిపేటలో వైకాపా నాయకుడు ఎన్.శ్రీమన్నారాయణ దగ్గరుండి తాళం పగలగొట్టించి తెరిపించారు. జి.వేమవరంలో వైకాపా నాయకులు ఎన్.శ్రీనివాసరావు, మట్టా లింగమూర్తి కేంద్రం తెరిపించారు.నీ అమలాపురం మార్కెట్ వీధిలో వైకాపా కౌన్సిలర్ బండారు గోవింద్ స్వయంగా కేంద్రం తాళాలు పగలగొట్టారు.

# రెచ్చిపోతున్న భూబకాసురులు



జగ్గంపేట,:సీలింగ్, మిగులు భూములు ఎక్కడికక్కడ కబ్జాకు గురవుతున్నాయి. వీటికి సంబంధించిన దస్త్రాలను సైతం కొందరు పెద్దలు తారుమారు చేస్తున్నారు. ఎకరం సుమారు రూ.40 లక్షలు పలికే సీలింగ్, మిగులు భూములను ఇప్పటికే కొందరు ప్రజాప్రతినిధుల అండదండలతో దర్జాగా సాగు చేసుకుంటున్నారు. రాజపూడి, గుర్రంపాలెం రెవెన్యూ పరిధిలో సుమారు ఏడు ఎకరాల సీలింగ్ భూములు భూస్వాముల స్వాధీనంలో ఉన్నాయి. 270/2ఎలో సుమారు 10.30 ఎకరాలు ఉండగా నాలుగేళ్ల క్రితం గుర్రంపాలెం గ్రామంలో తప్పుడు పత్రాలు సృష్టించి 2.50 ఎకరాలకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మరో రెండు ఎకరాల సీలింగ్ భూమిని ఆక్రమించుకుని ఆయిల్‌పాం తోటలు వేసుకుని దర్జాగా అనుభవిస్తున్నారు. బడా భూస్వామి ఆక్రమించుకున్న భూమిని ఆనుకుని ఉన్న 6.63 ఎకరాల సీలింగ్ భూమిని తృణమో ఫణమో ఇచ్చి రాయించేందుకు ప్రయత్నాలు జోరుగా చేస్తున్నట్లు తెలుస్తోంది. గుర్రంపాలెం శివారు బలభద్రపురం గ్రామ రెవెన్యూ పరిధిలో 270/2ఎలో ఉన్న మరో 6.63 ఎకరాల కోసం వైకాపాకు చెందిన నాయకులు ఎర వేస్తున్నారు. ఈ భూములను 20 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న దళితులు, బీసీలను పక్కన పెట్టి అధికార పార్టీకి చెందిన సర్పంచి తనయుడితో సహా మరో 8 మంది పార్టీ కార్యకర్తలకు పట్టాలు మంజూరు చేసేందుకు పంచాయతీలో తీర్మానం చేసి తహసీల్దారు కార్యాలయానికి పంపించారు. రెవెన్యూ అధికారులు 16 మందికి పట్టాలు మంజూరుకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. 16 మంది లబ్ధిదారుల్లో ఏడుగురు మాత్రమే సాగుదారులు ఉండగా మిగిలినవి అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులే ఉన్నట్లు తెలుస్తుంది. దీనిపై 16 రోజులుగా సాగుదారులు ఆందోళనబాట పట్టడంతో ఆర్డీవో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సీలింగ్ భూములను పార్టీ నాయకులకు కట్టబెట్టే యత్నంతో ఎమ్మెల్యే చంటిబాబు పాత్ర ప్రధానంగా ఉందని సాగుదారులు ఈ సందర్భంగా ఆరోపిస్తున్నారు.

# ఈఎస్ఐకి సామగ్రి సరఫరా నిలిపివేత



రాజమహేంద్రవరం:కార్మికులకు ఉండేదే తక్కువ జీతాలు. ఆ మొత్తంతోనే కుటుంబాన్ని పోషించుకోవాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తితే బోలెడు ఖర్చు. వారికి వైద్య సేవలు అందించేందుకు ఈఎస్ఐ ఆసుపత్రే ఆధారం. అలాంటి కీలకమైన రాజమహేంద్రవరం ఈఎస్ఐ ఆసుపత్రికి సుస్తీ చేసింది. అనారోగ్య సమస్యతో వెళ్తే, వ్యాధి నిర్ధారణ చేసే పరిస్థితి లేకపోవడంతో ప్రైవేటు ల్యాబ్‌లకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటోంది. సాధారణ బీపీ, మధుమేహం తదితర పరీక్షలు మినహాయిస్తే మిగిలిన వాటికి అవసరమైన రసాయనాలు మాత్రం నెలల తరబడి రావట్లేదు. సిరంజీలు, దూది, ఐవీ సెట్లు లేకపోవడం గమనార్హం. ఇదేమని ప్రశ్నిస్తే గుత్తేదారుకు బకాయిలు చెల్లించకపోవడంతో ఆపేశారని వైద్యాధికారులు చెబుతున్నారు. సెంట్రల్ డ్రగ్‌స్టోర్‌కు విలువైన మందులు సరఫరా అవుతున్నా సిరంజీలు, సిలైన్స్, ఐవీ సెట్స్ లేవు. కొన్ని సందర్భాల్లో వైద్యులు కొంతమేర చందాలు వేసుకుని సమకూర్చుతున్నారు. లేకుంటే కార్మికులే కొనుగోలు చేసుకోవాలి. డ్రగ్ స్టోర్ నుంచి ఉభయగోదావరి జిల్లాకు ఆర్టీసీ ద్వారా మందులు సరఫరా చేయాల్సి ఉంది. రెండేళ్లుగా ఆ బిల్లులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7 లక్షల బకాయిలు పేరుకుపోయాయి. ఆర్టీసీ ముందుకు రాకపోవడంతో ఆసుపత్రి అంబులెన్స్ వాహనాల్లో సరఫరా చేస్తున్నారు. ఆసుపత్రిలో సాధారణంగా 24 రకాల పరీక్షలకు అవకాశం ఉన్నా సాధారణ మినహా సగం మేర ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయట్లేదు. మలేరియా, డెంగీ, హెచ్ఐవీ, సీఆర్‌పీ, ఆర్ఏ, ఏఎస్‌వో, థైరాయిడ్ తదితర పరీక్షలు నెలల తరబడి జరగట్లేదు. సెల్‌కౌంట్‌కు సంబంధించిన రసాయనాలు సైతం తక్కువగా ఉన్నాయి. ప్రైవేటుగా చేయిస్తే రూ.100 నుంచి రూ.500 వరకు కార్మికులపై భారం పడుతోంది. గతంలో నెలకు సగటున మూడు వేల పరీక్షలు జరగ్గా, ప్రస్తుతం ఆ సంఖ్య 1,000 దాటట్లేదు. కొన్ని పరిశ్రమలు సామాజిక బాధ్యతతో రూ.లక్షల విలువైన యంత్ర సామగ్రి అందిస్తున్నారు. రసాయనాలు, సర్జికల్ సామగ్రి సరఫరా చేసే గుత్తేదారుకు సుమారు రూ.4 లక్షల బకాయిలు ఉండడంతో వాటి సరఫరా నిలిపేశారు. దీంతో విలువైన యంత్ర సామగ్రిని వినియోగించలేని పరిస్థితి.

# విద్యుత్తు పొదుపు పాటిద్దాం



రాజమహేంద్రవరం: ప్రతిఒక్కరూ విద్యుత్తు వినియోగంలో పొదుపు పాటించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జేసీ తేజ్‌భరత్ సూచించారు. విద్యుత్తు పొదుపుపై గృహాలు, పరిశ్రమలు, వ్యాపార సముదాయాల ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టరేట్ ఆవరణలో జాతీయ విద్యుత్తు పొదుపు వారోత్సవాలు, అవగాహన ర్యాలీని జెండాఊపి ఆయన ప్రారంభించారు. గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొదుపు చర్యలు పాటించడం ద్వారా బొగ్గు, గ్యాస్, క్రూడ్‌ఆయిల్ వంటి శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈపీడీసీఎల్ రాజమహేంద్రవరం సర్కిల్ ఎస్ఈ టి.ఇ.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ఈ వారోత్సవాలను ఈ నెల 20 వరకు నిర్వహిస్తామన్నారు. తొలిరోజు ర్యాలీ నిర్వహించామని, మిగిలిన రోజుల్లో 'విద్యుత్తు పొదుపు- ప్రాముఖ్యత'పై అవగాహన సదస్సులు, విద్యార్థులకు పోటీలు, జానపద కళాప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఆర్డీవో చైత్రవర్షిణి, విద్యుత్తుశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని, ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో నూరుశాతం సాధించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తేజ్‌భరత్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పశు సంవర్ధక, వ్యవసాయ, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. నిబద్ధతతో బాధ్యతలు నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలని, తుపానుకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి గణన(ఎన్యుమరేషన్) త్వరగా పూర్తిచేసి తుది నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం రీసర్వేపై మండల స్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయసేందుకు తహసీల్దార్లు తమ పరిధిలోని సిబ్బందికి సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. సమ్మె కారణంగా జిల్లాలో మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాల్లో 1,541 కేంద్రాలు గురువారం తెరిపించామని, ఇంకా తెరుచుకోని 15 కేంద్రాల్లో పిల్లలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. 22,403 మంది రైతుల నుంచి మొత్తం 1,63,633.440 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 20,256 ఎఫ్‌టీవోలకు గాను రూ.212.42 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు.

# మిగ్‌జాం నష్టం రూ.246.52 కోట్లు

రాజమహేంద్రవరం: ఇటీవల సంభవించిన మిగ్‌జాం తుపాను జిల్లాను అతలాకుతలం చేసింది. ప్రజలకు అపార నష్టాన్ని మిగిల్చింది. భారీ వర్షాలతో పలు గ్రామాలను ముంచింది. ఈదురుగాలులతో బీభత్సం సృష్టించింది. ఆయా ప్రభుత్వ శాఖల పరిధిలో మొత్తం రూ.246.52 కోట్ల మేర నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేశారు. దీనిలో తాత్కాలిక నష్టం రూ.27.7 కోట్లుగా, శాశ్వత నష్టం రూ.219.44 కోట్లుగా అంచనా వేశారు. శాఖల వారీగా సంభవించిన నష్టాలపై అంచనా నివేదికలను ప్రభుత్వానికి పంపించారు. ఈ ప్రకారం జిల్లాలోని 18 మండలాల్లో 98 గ్రామాలు ప్రభావితంకాగా 12 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. 1,275 మంది తుపాను ప్రభావానికి గురయ్యారు. పట్టణాల్లో ఎక్కడా ముంపు లేదని నివేదికలో పేర్కొనడం గమనార్హం. ఆయా గ్రామాల్లో సహాయక చర్యల్లో భాగంగా 32 ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు 576 ఆహార పొట్లాలు, 960 తాగునీటి ప్యాకెట్లు, 25.15 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. శాఖల వారీగా నష్టం వివరాలిలా ఉన్నాయి. మొత్తం 173 గృహాలు దెబ్బతిన్నాయి. వీటిలో పూర్తిగా దెబ్బతిన్న పక్కాఇల్లు ఒకటి, కచ్చాఇళ్లు 27 ఉన్నాయి. పాక్షికంగా దెబ్బతిన్నవి 83 ఉండగా వీటిలో గుడిసెలు 62, నీట మునిగినవి 1057, ఎక్కువ సమయం 24 గంటలకు పైగా ముంపులో ఉన్నవి 1057, వారం రోజుల కంటే ఎక్కువ కాలం ముంపులో ఉన్నవి 369 ఉన్నాయి. దెబ్బతిన్న ఇళ్ల మొత్తం అంచనా విలువ రూ.17.3 లక్షలుగా చూపారు. పశుసంవర్ధక: ఆవులు ఆరు, గొర్రేలు 5 మృతిచెందగా రూ.2.10 లక్షల నష్టం జరిగింది. పౌల్ట్రీ, పశువుల కొట్టాలు, పశువైద్యశాలకు ఎటువంటి నష్టం జరగలేదు. ఆర్‌అండ్‌బీ: భారీ వర్షాలకు 347.12 కిలోమీటర్ల మేర ఉపరితల రోడ్లు దెబ్బతిన్నాయి. తాత్కాలిక నష్టాలు రూ.11.19 కోట్లు, శాశ్వత నష్టాలు రూ.137.15 కోట్లు. పంచాయతీరాజ్: మొత్తం 224.08 కిలోమీటర్ల మేర 70 రోడ్లు దెబ్బతిన్నాయి. మూడు భవనాలు పాడయ్యాయి. శాఖాపరంగా తాత్కాలిక నష్టాలు రూ.1588.8 లక్షలు,



శాశ్వత నష్టాలు రూ.7987.3 లక్షలు. పురపాలక: ఆయా పట్టణాల్లో 91 వీధి దీపాలు, ఒక భవనం దెబ్బతినగా మొత్తం రూ.1.36 కోట్ల నష్టం జరిగింది. మత్స్యశాఖ: దెబ్బతిన్న పడవలు, వలలు 9, పూర్తిగా దెబ్బతిని పాడైపోయిన పడవ ఒకటి, నష్టం జరిగిన చేపలు, రొయ్యల చెరువులు 12. మొత్తం మత్స్య సంపద నష్టం రూ.12.72 లక్షలు. విద్యుత్తు: 33 కేవీ ఫీడర్లు 46, 11 కేవీ ఫీడర్లు 238, సబ్‌స్టేషన్లు 46 తుపాను ప్రభావానికి గురయ్యాయి. 33 కేవీ స్తంభాలు 14, 11 కేవీ స్తంభాలు 111, ఎల్‌టీ స్తంభాలు 74 దెబ్బతిన్నాయి. మొత్తం శాఖాపరంగా రూ.73.8 లక్షలు నష్టం వాటిల్లింది. వ్యవసాయం: వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి మొత్తం 16352.37 హెక్టార్లలో వివిధ పంటలు తుపాను ప్రభావానికి గురయ్యాయి. వీటిలో 14621.8 హెక్టార్లలో వ్యవసాయ, 1730.57 హెక్టార్లలో ఉద్యాన పంటలు ఉన్నాయి. వీటికి సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో నష్టంపై చేపట్టిన గణన చివరి దశకు వచ్చింది. ఈ జాబితాను ఈ నెల 18 నుంచి 23 వరకు ఆర్బీకేల వద్ద ప్రదర్శించి తుది జాబితాను 24న ప్రభుత్వానికి పంపించనున్నట్లు సంబంధిత శాఖల అధికారులు చెబుతున్నారు.

# దళితుల భూముల్లో ఇసుక దోపిడీ

తాళ్లపూడి, న్యూస్‌టుడే: అక్రమార్కులు లంకభూములనూ వదలట్లేదు. తాతముత్తాల నుంచి సంక్రమించిన భూముల్లోకి చొరబడ్డారు. ఇటీవల ఓ గ్రామానికి చెందిన ప్రజలు అడ్డుకుంటే రెండురోజులు నిలిపేశారు. తాజాగా మరో వైపు నుంచి తవ్వి, తరలిస్తుండటంతో మరో గ్రామం ప్రజలు అడ్డుకున్నారు. ఇదంతా జరుగుతోంది.. హోంమంత్రి తానేటి వనిత నియోజకవర్గమైన తాళ్లపూడి మండలంలో. వివరాల్లోకి వెళ్తే.. తాళ్లపూడి మండలం బల్లిపాడు, కొవ్వూరు మండలం చిడిపి సరిహద్దులో ఓపెన్‌ర్యాంపులో ఇసుక అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. ఈనెల 12న చిడిపి గ్రామానికి చెందిన 97 మంది దళిత రైతులు వీటిని అడ్డుకున్నారు. తవ్వకాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం మరోవైపు నుంచి తవ్వకాలు సాగిస్తుండటంతో తాళ్లపూడి మండలం వేగేశ్వరపురానికి చెందిన 54 మంది దళితులు తవ్వకాలు అడ్డుకుని రహదారిపై నిరసన చేపట్టారు. పోలీసులు అక్కడకు చేరుకుని, ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటి వరకు తమభూముల్లో తవ్విన ఇసుకకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ది ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ పేరుతో ప్రభుత్వం సుమారు 54 మందికి 54 ఎకరాలు ఇచ్చిందని వారు చెబుతున్నారు. ఏటా ఈ



భూములను ఆడిట్ చేయిస్తున్నామన్నారు. సంబంధిత పట్టాలు తమ వద్దే ఉన్నాయన్నారు. తాతముత్తాతల నుంచి వచ్చిన ఈ భూముల్లో అపరాలు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసేవారమని, వరదల కారణంగా ఇసుక మేటలు వేసిందన్నారు. రాకపోకలకు కంకర రహదారిని నిర్మించారు. ఇసుక లారీలు దిగబడిపోకుండా ఉండేందుకు కొబ్బరి కొమ్మలను వేస్తున్నారు. నాలుగైదు ట్రాక్టర్ల కొబ్బరి కమ్మలను తెచ్చి దారి ఏర్పాటు చేస్తున్నారు.

# రాయితీలు లేక నేతన్న దిగాలు

మేడికొండూరు :మంగళగిరి, తెనాలి, పొన్నూరు, ఫిరంగిపురం మండలాల్లో విస్తరించి ఉన్న ఈ సంఘాలు వేల మందికి ఉపాధి కల్పించేవి. ప్రోత్సాహకాలు, రాయితీలు లేక ప్రభుత్వ సాయం అందక వాటి మనుగడ కష్టతరంగా మారింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అయిదేళ్ల క్రితం 70 సంఘాలుండేవి. ప్రస్తుతం 28 మాత్రమే ఉన్నాయి. మిగిలినవన్నీ మూతపడ్డాయి. గతంలో కూలీలు 4,000 మంది పని చేసే వారు ప్రస్తుతం 500 మంది పనిచేస్తున్నారు. దీన్ని బట్టి సంఘాల దుస్థితిని అర్థం చేసుకోవచ్చు. స్వాతంత్ర్యం రాక ముందే ఏర్పడిన ఈ సంఘాలు అప్పట్లో ఆర్థిక వనరులుగా పేరుగాంచాయి. వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణులు ఈ సంఘాల్లో కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఇప్పటికీ పొలం పనికి వెళ్లలేని వృద్ధులు, గృహిణులు సొసైటీల్లో పని చేస్తుంటారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న సంఘాల అభివృద్ధిపై ప్రభుత్వం శీతకన్నేసింది. వైకాపా పాలనలోని ఈ నాలుగున్నరేళ్లలో యారం సబ్సిడీ, పావల వడ్డీ, రిబేట్, త్రిఫ్టు వంటి పథకాలు లబ్ధిదారులకు అందలేదు.

## న్యాయం జరిగే వరకు ఉద్యమం



చిత్తూరు:అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన హామీలు అమలు చేసేంత వరకు ఉద్యమం ఆగదని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సుజని, ప్రభావతి స్పష్టం చేశారు. కొంగారెడ్డిపల్లె సీడీపీవో కార్యాలయంలో ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిరసన చేపట్టి, భిక్షాటన చేశారు. శాంతియుతంగా ఉద్యమిస్తే అధికారులతో బెదిరింపు చర్యలకు పాల్పడుతూ.. తమ పోరాటాన్ని అణచివేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. తెదేపా నాయకులు వీవై రాజేశ్వరి, సీపీఎం నాయకులు చైతన్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘాల నాయకురాళ్లు ప్రేమ, బుజ్జి, అరుణ, సునీత, కాంగ్రెస్, సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కుప్పం పట్టణం: వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుతో అంగన్‌వాడీలు గడ్డి తిని బతకాల్సిందేనని ఆ సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

# రాత్రి వేళల్లో ఇసుక అక్రమ తరలింపు?

గూడూరు:ఇసుక అక్రమ తవ్వకాల్లో వైకాపా నాయకులు మునిగి తేలుతున్నారు. రవాణా చేసే ట్రాక్టర్లపై ఏకంగా ముఖ్యమంత్రి చిత్రాలు పెట్టుకోవడం.. ట్రక్కులకు వైకాపా రంగులేసి మరీ తరలిస్తున్నారు. ఇలా వరదల నుంచి తేరుకుంటున్న నదీ ప్రాంతాల్లో ఇసుక దొంగలుగా తెగబడుతున్నారు. రాత్రి వేళల్లో విచ్చల విడిగా తవ్వేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం మెండుగా ఉండటంతో నేతలు ఆడిందే ఆటగా సాగుతోంది. వర్షాల నేపథ్యంలో ఇసుక కొరతను సొమ్ము చేసుకుంటూ ట్రాక్టర్ ఇసుక ధర రూ.8 వేలకు అమ్ముతున్నారు. కొందరు నిల్వ చేసి ధర పెంచి విక్రయిస్తున్నారు. ఇదంతా తెలిసినా అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని స్వర్ణముఖి, కాళంగి నదుల్లో అధికారిక రీచ్‌లు ఎక్కడా లేవు. యార్డుల నుంచి మాత్రమే ఇసుక తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. పూడిక తీయడానికి అనుమతులు లేవు. ఇవన్నీ కాదని కొందరు అక్రమంగా ఇసుక తవ్వి తరలిస్తున్నారు. స్వర్ణముఖి నదిలో నీటి ప్రవాహం తగ్గడంతో ఇసుక తోడేళ్లు చొరబడ్డాయి. నాయుడుపేట మండలం తుమ్మూరు, తిమ్మాజికండ్రిగ, చిట్టమూరు మండలం గునపాటిపాళెం, మెట్టు ప్రాంతాల్లో ఇసుక తరలిస్తున్నారు. ఇక్కడ నుంచి ట్రాక్టర్లతో తీసుకెళు న్నారు. వాటిని నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన టన్ను ధర రూ.675 కాగా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. నిర్మాణదారులతోపాటు పక్కా ఇళ్ల లబ్ధిదారులు ఇసుక కోసం నానా తంటాలు పడుతున్నారు. అక్రమ నిల్వలు: స్వర్ణముఖీ తీరం వెంబడి రహదారుల అనుకుని చాలా చోట్ల ఇసుక నిల్వలు ఉంచారు. వీటిల్లో ఉన్న ఇసుక వైకాపా నేతలకు సబంధించింది కాగా ఇక్కడ ట్రాక్టర్ ఇసుక రూ.8 వేలకు పైగా కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఉదాహరణకు పెళ్లకూరు మండలం పెన్నేపల్లి గ్రామం ఆలయం వద్ద.. ఇదే ప్రాంతంలో ఓ అపార్ట్‌మెంట్ వెనుక నిల్వలున్నాయి. ఇక్కడి నుంచి ఇసుక తరలించి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. వీరంతా వరదలకు ముందు ఇసుక నిల్వ చేయడంతో గిరాకీ పెరిగింది. ప్రత్యేక కాపలా వ్యవస్థ: ఇలా ఇసుక తవ్వకాల సమయంలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. ఎక్కడైనా అధికారి వస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే యంత్రాలు పక్కకు వెళ్తాయన్న మాట. పట్టుకుంటే వదలి పెట్టేవరకు వదలరు. ఏకంగా రాత్రయినా ప్రజాప్రతినిధికి ఫోన్ వెళ్తోంది.. తమ వారే వదిలిపెట్టేయాలన్న హెచ్చరికలు వచ్చేస్తున్నాయి. దీంతో అధికారులు కూడా వంతు పాడక తప్పడంలేదు. కరకట్టలు బలహీనం చేసి చొచ్చుకొస్తున్నా జలవనరుల శాఖ పట్టనట్లు వ్యవహరిస్తోంది. మావాళ్ల



వద్దే తీసుకోవాలని హుకుం: ప్రజాప్రతినిధులకు దగ్గరగా ఉంటున్న కొందరు నేతలు పరిశ్రమలు, ఇతర వర్గాల వారికి హెచ్చరికలు చేస్తున్నారు. మా వాళ్ల వద్దే ఇసుక తీసుకోవాలని హుకుం చేస్తున్నారు. ఇలా పెళ్లకూరు మండలంలోని ఓ పరిశ్రమకు ఇసుక తోలకంపై ఇద్దరు వైకాపా ప్రజాప్రతినిధుల మధ్య వివాదం చోటు చేసుకోగా ఓ బడా నేత అరంగేట్రం చేసి తన అనుచరుడికి అండగా నిలిచారు. ఇలా ఇక్కడ ఇసుక తరలింపుపై దుమారం రేగుతోంది. నాయుడుపేట పట్టణంలో ఇసుక ఎక్కడికి తరలించాలన్నా.. ఓ నేత అనుమతి తీసుకోవాల్సి ఉంది. సదరు నేత పట్టణం, పల్లెల్లో పెత్తనం చేస్తుండగా అతని అనుచరుల ట్రాక్టర్ల నుంచే ఇసుక తీసుకోవాలని ఆదేశాలివ్వడం గమనార్హం. ఈ ట్రాక్టర్లు ఎక్కడా ఆగడానికి లేదు. ఇటు పోలీసులు, సెబ్ అధికారులు ఇక్కడికి వెళ్లడానికి భయపడుతున్న పరిస్థితి.

# బడులపై విద్యుత్తు బకాయిల బండ

పుట్టపర్తి : శ్రీసత్యసాయి జిల్లాలో ప్రాథమిక 1159, ప్రాథమికోన్నత 230, ఉన్నత పాఠశాలలు 307 ఉన్నాయి. విద్యుత్తు బకాయిలు నాలుగు నెలలుగా చెల్లించకపోవడంతో పేరుకుపోతున్నాయి. బిల్లులు పాఠశాలల పాలిట శరాఘాతంగా పరిణమించాయి. నాడు-నేడు కింద పాఠశాలల్లో జరుగుతున్న పనులకు విద్యుత్తు వినియోగం ఉండటంతో బిల్లులు అధికంగా వస్తున్నాయి. ఒక్కో ప్రాథమిక పాఠశాలకు నెలకు రూ.600 నుంచి రూ.1000, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.1000 నుంచి రూ.1500 వరకు, ఉన్నత పాఠశాలలకు రూ.2 వేల నుంచి రూ.3 వేలకు పైగా బిల్లులు వస్తున్నాయి. వీటిని చెల్లించడం పాఠశాలలకు భారంగా మారింది. కనీసం పాఠశాల గ్రాంటు నుంచి చెల్లిస్తామంటే.. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి నయాపైసా విడుదల కాలేదు. దీంతో ఏం చేయాలో తెలియక ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు. నాలుగు నుంచి ఆరునెలల వరకు విద్యుత్తు బిల్లులు చెల్లించకపోవడంతో.. నెలానెలా బిల్లులకు తోడు బకాయిలకు అదనపు రుసుం విధిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పాఠశాలల విద్యుత్తు బిల్లులు రూ.కోట్లలో పేరుకుపోయాయి. విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీ ఎప్పటికి అమలవుతుందోనని ప్రధానోపాధ్యాయులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యుత్తు బిల్లులను ప్రతినెలా ప్రభుత్వం చెల్లిస్తుంది. బిల్లలను సమగ్ర శిక్షాభియాన్ అధికారులకు పంపితే ప్రభుత్వం అందుకు సంబంధించిన నిధులు విడుదల చేస్తుంది.' విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ నాలుగున్నర నెలల కిందట చేసిన ప్రకటన ఇది. దీంతో నాటి నుంచి బిల్లులను హెచ్‌ఎంలు పంపుతున్నా.. ప్రభుత్వం చెల్లించకపోవడంతో.. నెలనెలా బకాయిలు పేరుకుపోతున్నాయి. పుట్టపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నాలుగున్నర నెలలుగా విద్యుత్తు బకాయి లు చెల్లించలేదు. ప్రతినెలా రూ.2 వేల నుంచి రూ.3 వేల



వరకు బిల్లు వస్తుంది. సకాలంలో చెల్లించకపోవడంతో అదనపు రుసుంతో కలిసి బకాయిలు రూ.18,200 చేరింది. విద్యుత్తు అధికారులు బకాయిలు చెల్లించాలని పాఠశాల వద్దకు వెళ్లి ఉపాధ్యాయులపై ఒత్తిడి చేస్తున్నారు. కొత్తచెరువు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు నాలుగు నెలలు విద్యుత్తు బకాయిలు రూ.13,650, బాలిక ఉన్నత పాఠశాలకు రూ.13,250 చెల్లించాల్సి ఉంది. బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో రూ.11 వేలు చెల్లించాల్సి ఉండటంతో సిబ్బంది సరఫరా తొలగిస్తామని చెప్పారు. దీంతో ప్రధానోపాధ్యా యుడు బాబాసాహెబ్ సొంతంగా రూ.5 వేలు చెల్లించారు. ఇలాగే లోచర్ల ప్రాథమికోన్నత పాఠశాలకు సంబంధించి ప్రధానోపాధ్యాయురాలు భానుప్రియ రూ.6 వేలు చెల్లించారు. పాఠశాలల విద్యుత్తు బకాయిలు చెల్లించాలని, ఉపాధ్యాయులను కోరుతున్నాం. ఒక్కొక్క పాఠశాల నుంచి నాలుగు నుంచి ఆరు నెలల విద్యుత్తు బకాయిలు వసూళ్లు కావాల్సివుంది. డిసెంబరులోగా చెల్లించాలని నోటీసులు పంపుతున్నాం, చెల్లించకుంటే విద్యుత్తు సరఫరా తొలగిస్తాం.

# గుట్టుచప్పుడు కాకుండా..గుట్ట చదును

కదిరి: జాతీయ రహదారికి ఆనుకుని ఉన్నగుట్టపై కన్నేసి గంటల వ్యవధిలో చదును చేశారు.పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి 42 ఆనుకుని ఉన్న సర్వేనంబరు 41లో 19 ఎకరాల్లో గుట్ట విస్తరించి ఉంది. ఐదెకరాలు మురుగునీటి శుద్ధి కేంద్రం కోసం మున్సిపాలిటీకి కేటాయించారు. ఈ గుట్టపై కన్నేసిన వ్యక్తులు హిటాచీల సాయంతో రెండ్రోజుల కిందట గంటల్లోనే చదును చేసేశారు. పట్టణానికి సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని చదునుచేసినా రెవెన్యూ అధికారులు దృష్టికి రాకపోవడంపై గతంలో పట్టాల పొందిన రైతులతోపాటు స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువచేసే సుమారు పది ఎకరాల భూమిని చదును చేశారు. ఇక్కడ 2005లో నలుగురు రైతులకు 4 ఎకరాల అసైన్డ్ పట్టా ఇచ్చారు. పట్టా పొందిన రైతులు సాగు చేయలేదు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు వ్యక్తులు గుట్టపై కన్నేశారు. అధికారపార్టీ నాయకుల అండతో వారి అనుయాయులే గుట్టను చదును చేశారంటూ పట్టాలు పొందిన రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ సిబ్బందికి విషయం తెలిసినా అధికారపార్టీ నాయకుల ఒత్తిళ్లతో మిన్నకుండిపోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణ సరిహద్దుల్లోని



విలువైన భూములు అన్యాక్రాంతమవుతున్నా.. పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. సర్వేనంబరు 41లో వాగుకు ఆనుకుని ఐదెకరాలు మురుగునీటి శుద్ధి కేంద్రం కోసం మున్సిపాలిటీకి కేటాయించాం. ఐదు కిలోమీటర్లలోపు ఉన్నందున ఇక్కడ అసైన్డ్ కూడా ప్రతిపాదించలేదు. గుట్టను ఎవ్వరూ చదును చేశారో పరిశీలించాలని సిబ్బందిని ఆదేశిస్తాం. గుట్టను తవ్వినవారిని గుర్తించి చర్యలు తీసుకుంటాం.

# సాగునీరు ఇచ్చే వరకూ ఉద్యమం



ఉరవకొండ : ఇక్కడి చెరువులకు గాని. పంటలకు గాని నీరివ్వకుండా కృష్ణా జలాలను పుంగనూరుకు తరలించడం ఏమిటి?. ఈ దౌర్భాగ్యం ఎక్కడా ఉండదు. ఒక్క తడికి నీరివ్వమని అడిగినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. కృష్ణా జలాలను తరలించాలని జీబీసీ ఆయకట్టు రైతులు అనంతపురం-బళ్లారి జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలను కాపాడి.. రైతులను ఆదుకోమని తాము అడుగుతుంటే.. వైకాపా నాయకులు మాత్రం ఓట్లను తొలగించాలని సీఎంను, ప్రభుత్వ పెద్దలను కలుస్తున్నారని దుయ్యబట్టారు. పంటలు కాపాడేందుకు ప్రయత్నిస్తుంటే అధికార పార్టీ నాయకులు తమపై లేనపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. నీరు తరలించేంత వరకూ రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. నీరిచ్చి ఆదుకోవాలని నిరసన తెలిపితే పోలీసులు అరెస్టు చేయడం దారుణమని రైతులు మండిపడ్డారు. విడపనకల్లు తహసీల్దారు కార్యాలయాన్ని ముట్టడిస్తే రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్న అధికారులు పట్టించుకోలేదని దుయ్యబట్టారు. దీంతోనే తాము రోడ్డెక్కాల్సి వచ్చిందన్నారు. తమకు మద్దతు ఇచ్చిన నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, విడపనకల్లు తెదేపా మండల కన్వీనర్ చిన్న మారయ్య, నాయకులు మారయ్య, సన్నప్పయ్య, తిమ్మప్ప, యర్రగుంట్ల వెంకటేశ్, భీమలింగచౌదరి, ముక్కర జయరామిరెడ్డి, కావలి తిప్పన్న, తిప్పయ్య, మల్లికార్జున, రామాంజనేయులు, వన్నూరుస్వామి, కుమార్, రాజన్న, మాబుసాబ్, సుంకురత్నమ్మ, ప్యారం కేశవ, నెట్టెం రాంబాబు, పుట్టన్నస్వామి, మోపిడి గోవిందు, ఎర్రిస్వామి, జనసేన నాయకులు గౌతమ్, చంద్రశేఖర్, సీపీఐ నాయకులు మల్లికార్జున, సుల్తాన్, సర్పంచులు చంద్రశేఖర్, తిప్పారెడ్డి, తిమ్మ రాజు, జనార్దన్ నాయుడు, హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు. రైతుల ఆందోళనతో జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌తో కలెక్టరు గౌతమి చరవాణిలో మాట్లాడారు. జీబీసీకి కృష్ణా జలాల తరలింపు అవసరాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతామని ఆమె పేర్కొన్నారు. జీబీసీ ఆయకట్టు కింద ఏఏ పంటలు, ఎంత మేర సాగులో ఉన్నాయన్న దానిపై నివేదిక ఇస్తామని కలెక్టర్ వివరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.


# వేతనాలివ్వకుంటే ఎలా బతికేది?



అనంతపురం : ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇవ్వాలని చట్టంలో ఉంది. రెండేళ్లుగా రాష్ట్రంలో ఒకటో తేదీ జీతం ఇవ్వడం గగనం అవుతోంది. ఇప్పటికే ఇరవై రోజులు దాటుతున్నా జీతాలు పూర్తిగా ఇవ్వలేదు. వేతనాలే ఇవ్వకపోతే ఎలా బతకాలి.. అని ఏపీ ఐక్య ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్) నాయకులు డీఆర్‌ఓ గాయత్రీదేవితో తీవ్ర ఆవేదన, అసంతృప్తి వ్యక్తపరిచారు. ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఆ తర్వాత ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు జీతాలు సక్రమంగా ఇవ్వలేదని చెప్పారు. రోజువారి ఖర్చులకే కాదు.. బ్యాంకు రుణాలకు కంతుల చెల్లింపు కోసం చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. దీంతో అపరాధ రుసుం చెల్లించాల్సి వస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పీఆర్‌సీ బకాయిలు రూ.6,246 కోట్లు, పీఆర్‌సీ కంటే ముందు డీఏ బకాయిలు రూ.1,136 కోట్లు, కొత్త డీఏల అరియర్స్ రూ.2,500 కోట్లు, పీఎఫ్ రుణాల చెల్లింపులు రూ.1000 కోట్లు, సరెండర్ లీవుల బకాయిలు రూ.250 కోట్లు, తుది చెల్లింపులు రూ.300 కోట్లు.. ఇలా మొత్తం రూ.11,462 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. నాలుగేళ్లగా ఇదే తంతు కొనసాగుతున్న ప్రభుత్వం కనీస స్పందన లేదని ఆరోపించారు. వీటి సాధన కోసమే దశల వారి ఉద్యమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈనెల 21 దాకా వినతులు ఇవ్వడం, 27న తాలుకా, డివిజన్ కేంద్రాల్లో 6 గంటలు ధర్నా, జనవరి 3న జిల్లా కేంద్రంలో 12 గంటలు ధర్నా, 7, 8న రాష్ట్ర స్థాయిలో 36 గంటలు నిరసన.. వంటి ఆందోళనలు చేపట్టామన్నారు. డీఆర్‌ఓను కలిసిన వారిలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు రమణయ్య, జిలఆల ఉపాధ్యక్షురాలు సరళ, దేవేంద్రమ్మ, జిల్లా కార్యదర్శి రఘురామయ్య, ఆడిట్ కన్వీనర్ సుబ్బరాయుడు, గంగాధర్, రాజుకుల్లాయప్ప పాల్గొన్నారు.

# తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రాలు

అనంతపురం: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల నిరవధిక సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం తొలిరోజు నుంచి యత్నించినా ఫలితం ఒనగూరలేదు.స్వయంగా అనంత, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్, జేసీలు సైతం రంగంలోకి దిగినా పూర్తి స్థాయిలో కేంద్రాలను తెరిపించలేకపోయారు. పిల్లలను కేంద్రాలకు రప్పించి పౌష్టికాహారాన్ని పంపిణీ చేయలేని దుస్థితి నెలకొంది. సిబ్బంది సమ్మె మంగళవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. మంగళవారం 'న్యూస్‌టుడే' బృందం అనేక కేంద్రాలను పరిశీలిస్తే చాలా చోట్లా కేంద్రాలు మూతపడ్డాయి. సమ్మె ప్రారంభంలో బలవంతంగా తాళాలు పగలగొట్టారు. ఆ తర్వాత సచివాలయ సిబ్బంది వేరే తాళాలు వేసుకుని వెళ్లారు. ఆ తర్వాత రోజుల నుంచి కేంద్రాలను తెరిచేవారే లేరు. తాళాలు పగలగొట్టి తెరిచిన కేంద్రాల్లో ఒకటి రెండు రోజులు సచివాలయ సిబ్బందిని నియమించారు. చాలా ప్రాంతాల్లో వీరు వెళ్లకపోవడంతో ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలకు అప్పగించారు. వీరు కూడా ససేమిరా అనడంతో వాలంటీర్లపై ఆధారపడింది. తాజాగా డీఆర్‌డీఏ-వైకేపీ, మెప్మా ప్రాజెక్టుల ఏపీఎం, సీసీ, యానిమేటర్లను రంగంలోకి దింపుతోంది. పిల్లలను పిలుచుకుని వచ్చి.. వంటా వార్పు చేసే బాధ్యతను డ్వాక్రా సంఘాల సభ్యులకు అప్పగిస్తున్నారు. గుత్తి, అనంత అర్బన్, కంబదూరు, కళ్యాణదుర్గం, సీకేపల్లి, నల్లమాడ, ఓడీసీ, కదిరి, సోమందేపల్లి, మడకశిర, ధర్మవరం వంటి ప్రాజెక్టుల పరిధిలో వంటా వార్పు కష్టంగా మారింది. దీనికితోడు గ్యాస్, కూరగాయలు సమస్య తలెత్తింది. కొన్ని ప్రాంతాల్లో కంటి తుడుపుగా సమీప పాఠశాలల్లో భోజనాన్ని తెచ్చి పెడుతున్నారు. అనంత నగరం, తాడిపత్రి, హిందూపురం, పెనుకొండ వంటి ప్రాంతాల్లో అంగన్‌వాడీ టీచర్లు వచ్చే దాకా పిల్లలను పంపమని స్వయంగా తల్లిదండ్రులే తెగేసి చెప్పారు. ఈ నెలలో రెండు దఫాలే సరకులు సరఫరా చేస్తున్నారు. సిబ్బంది సమ్మెకు వెళ్లే రెండు రోజులు ముందే బాలింత, గర్భిణి, మూడేళ్లలోపు పిల్లలకు ఒక విడత కోడిగుడ్లు, పాలు,3 కిలోల బియ్యం,కిలో కందిపప్పు, అర లీటరు వంట నూనె.. వంటి పౌష్టికాహారాన్ని అందజేశారు. రెండో విడతగా ఈనెల 22 నుంచి పంపిణీ చేయాల్సి ఉంది. రాగి పిండి,అటుకులు, బెల్లం,వేరుసెనగ చిక్కీ, ఎండు



ఖర్జూరం, కోడిగుడ్లు, పాలు, బాలామృతం.. వంటి వా టిని అందించాలి. సిబ్బంది సమ్మెలో ఉండటంతో ఆ సరకులు తీసు కోడానికి ఎవరూ ముందుకు రాలేదు. చాలా ప్రాంతాల్లో వీరు వెళ్లకపో వడంతో ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలకు అప్పగించారు. వీరు కూడా ససేమిరా అనడంతో వాలంటీర్లపై ఆధారపడింది. తాజాగా డీఆర్‌డీఏ-వైకేపీ, మెప్మా ప్రాజెక్టుల ఏపీఎం, సీసీ,యానిమేటర్లను రంగంలోకి దింపుతోంది. పిల్లలను పిలుచుకుని వచ్చి.. వంటా వార్పు చేసే బాధ్యతను డ్వాక్రా సంఘాల సభ్యులకు అప్పగిస్తున్నారు. గుత్తి, అనంత అర్బన్, కంబదూరు, కళ్యాణదుర్గం,సీకేపల్లి, నల్లమాడ, ఓడీసీ, కదిరి, సోమందేపల్లి, మడకశిర, ధర్మవరం వంటి ప్రాజెక్టుల పరిధిలో వంటా వార్పు కష్టంగా మారింది. కొన్ని ప్రాజెక్టుల పరిధిలో సచివాలయ సిబ్బందే పౌష్టికాహారాన్ని కేంద్రాలకు దింపుతున్నారునిల్వ చేస్తున్నారు. కొన్నిచోట్ల ఏకంగా లబ్ధిదారులకు అందిస్తున్నారు. గుత్తి ప్రాజెక్టులో ఓ ఏఎన్‌ఎం లబ్ధిదారులకు ఇస్తున్నామని చెబుతున్నారు. అసలు లబ్ధిదారులు ఎవరు అన్న వివరాలు తెలీదు. హడావుడిగా సరకులను తీసుకోవడం, లబ్ధిదారులకు ఇవ్వడం, రోజు వారి ఫీడింగ్ విషయాల్లో ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు పంపుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని 5,126 కేంద్రాలకు గాను కనీసం రెండు వేలు కూడా తెరుచుకోలేదు.

## అనుమతి లేకుండా పైప్‌లైన్ పనులు

# వైకాపా నాయకులను ప్రశ్నించిన కౌన్సిలర్



తాడిపత్రి,:తాడిపత్రిలోని ఆసుపత్రిపాళెంలో మంగళవారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. వైకాపా నాయకులు మున్సిపాలిటీ అనుమతులు లేకుండా అనధికారికంగా తాగునీటి పైపులైను పనులు చేస్తుండటంపై స్థానిక 27వ వార్డు తెదేపా కౌన్సిలరు రేష్మాపర్వీన్ ప్రశ్నించారు. ఈ క్రమంలో ఇరు పార్టీల శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ విషయం తెలిసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సంఘటనా స్థలం వద్దకు కార్యకర్తలతో చేరుకున్నారు. దీంతో కాలనీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. ఈ సమాచారం తెలియడంతో శిక్షణ డీఎస్పీ హేమంత్‌కుమార్ పోలీసు బందోబస్తుతో అక్కడికి వచ్చి ఇరు వర్గాల వారిని పంపించారు. వార్డు కౌన్సిలర్ రేష్మాపర్వీన్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల వైకాపా కండువా కప్పుకొన్న జిలాన్‌బాషా మరికొంత మంది తనపై అసత్య ఆరోపణలు చేస్తూ.. ఉద్దేశ పూర్వకం గా తన వార్డులో అనధికారికంగా తాగునీటి పైపులైను పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. తాగునీటి పైపులైన్ సమస్యపై కౌన్సిల్‌లో ఇది వరకే ప్రస్తావించానని, పలుమార్లు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి..
వినతిపత్రం ఇచ్చానని వివరించారు. పనులు మీరెందుకు చేస్తున్నారని అడిగినందుకు తనతో గొడవకు దిగారని ఆమె పేర్కొన్నారు. కాలనీలో ప్రజలకునీటి సౌకర్యం కల్పించేందుకుగతంలో మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వీధి ట్యాంకులు, బోర్లు వేయించారన్నారు. ఇన్నాళ్లు లేనిదీ ఇప్పుడు అధికార పార్టీ నాయకులు ఎందుకొస్తున్నారని ఆమె ప్రశ్నించారు. పనులు చేస్తుంటే స్థానికులు కూడా వారిని ప్రశ్నించారన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ అబ్దుల్ రహీం, కౌన్సిలర్లు మల్లికార్జున, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

### అతి తక్కువ ధరకే 5జీ ఫోన్..

# ఫ్లిప్ కార్ట్‌లో అదిరే ఆఫర్..

ఇటీవల కాలంలో 5జీ స్మార్ట్ ఫోన్లకు డిమాండ్ పెరుగుతోంది. ఎయిర్ టెల్, జియో వంటి టెలికాం సంస్థలు అన్ని నగరాల్లో 5జీ సేవలను అందుబాటులోకి తేవడంతో అందరూ 5జీ ఫోన్లను కావాలనుకుంటున్నారు. అయితే 5జీ ఫోన్ల రేటు కాస్త ఎక్కువగానే ఉంటున్నాయి. దీంతో తక్కువ ధరలో దొరికే స్మార్ట్ ఫోన్ల కోసం వినియోగదారులు వెతుకుతున్నారు. మీరు కూడా అలాంటి ఫోన్ల కోసమే ఎదురుచూస్తుంటే మీ వెతుకులాటకు ఇక ఫుల్ స్టాప్ పెట్టేయొచ్చు. శామ్సంగ్ గెలాక్సీ నుంచి ఓ 5జీ ఫోన్ అనువైన ధరలో అందుబాటులో ఉంది. పైగా దానిపై పలు ఆఫర్లు కూడా ఉన్నాయి. ఆ స్మార్ట్ ఫోన్ మోడల్ పేరు శామ్సంగ్ గెలాక్సీ ఎఫ్14 5జీ. ఈ శామ్సంగ్ 5జీ స్మార్ట్ ఫోన్ కు సంబంధించిన స్పెసిఫికేషన్లు, ఫీచర్లు, అందుబాటులో ఉన్న డిస్కౌంట్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శామ్సంగ్ గెలాక్సీ ఎఫ్14 5జీ ఫోన్ అత్యల్ప ధరకు అందుబాటులో ఉంది. ఇది అధిక ధర కలిగిన శామ్సంగ్ గెలాక్సీ ఎం14 5జీలో ఉన్న అవే ఫీచర్లు ఉంటాయి. అయితే దీనికి దానికి ఉన్న ఒకే ఒక్క తేడా కెమెరా. ఎం సిరీస్ లో అధిక రిజల్యూషన్ ఉన్న కెమెరా ఉంటుంది. కాగా ఎఫ్14 5జీ ఫోన్ పై ప్రముఖ ఈ కామర్స్ సైట్ ఫ్లిప్‌కార్ట్ లో ప్రత్యేక ఆఫర్ లభిస్తోంది. ఫ్లిప్ కార్ట్ ఇయర్ ఎండ్ సేల్ లో భాగంగా ఈ శామ్సంగ్ గెలాక్సీ ఎఫ్14 ను రూ. 11,490కి కొనుగోలు చేయొచ్చు. అంతేకాక కొన్ని బ్యాంక్ ఆఫర్‌లు ఉన్నాయి. అవన్నీ కలిపితే దీనిని కేవలం రూ. 10,000కే కొనుగోలు చేయొచ్చు. శామ్సంగ్ గెలాక్సీ ఎఫ్14 5జీ ఫోన్ ధర రూ. 11,490గా ఉంది. వాస్తవానికి ఈ ఫోన్ ప్రారంభ ధర రూ. 12,990గా ఉండింది. అంటే వినియోగదారులు దీనిపై ఫ్లాట్ రూ. 1,500 డిస్కౌంట్ లభిస్తోంది. దీనికి అదనంగా కొన్ని బ్యాంకు కార్డులపై అదనంగా 10శాతం తగ్గింపు కూడా లభిస్తుంది. ఈ




ఆఫర్ కూడా కలుపుకుంటే ఇంకా తగ్గుతుంది. మీరు కనుక 5జీ స్మార్ట్ ఫోన్ తక్కువ ధరకే కావాలనుకుంటే మాత్రం ఇదే బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు. ఇది మీ అంచనాలకు అనుగుణంగా ఉంటుంది. దీనిలో సైడ్-మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్ కూడా ఉంటుంది. అలాగే దీనిలో అధిక సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఉంటుంది. 6,000ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. దీని కెమెరా పనితీరు కూడా చాలా బాగుంటుంది. వినియోగదారులు రిటైల్ బాక్స్‌లో ఛార్జర్‌ను పొందలేరు. ప్రజలు పాత ఛార్జర్‌పై అదనపు ఖర్చు చేయకుండా ఉండేందుకు దాన్ని ఉపయోగించడాన్ని పరిగణించవచ్చు. 6జీబీ ర్యామ్, 128జీబీ ఇంటర్నల్ మెమరీతో వస్తుంది. వెనుకవైపు కెమెరా ట్యూయల్ కెమెరా సెటప్ ఉంటుంది. 50ఎంపీ ప్రధాన కెమెరాతో పాటు, 2ఎంపీ కెమెరా ఉంటుంది. ముందు వైపు 13ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంటుంది. ఎక్సినోస్ 1330, ఆక్టా కోర్ ప్రాసెసర్ ఆధారంగా పనిచేస్తుంది.

### చలికాలంలో ఇవి తింటున్నారా..?

# అద్భుతమైన ప్రయోజనం


చలికాలంలో ప్రజలు ఆకుకూరలను వేడి వేడిగా వండుకుని తినడానికి ఇష్టపడతారు. ఉత్తర భారతదేశంలో అన్నం శనగపప్పుతో తింటారు. అలాగే కొన్ని చోట్ల పచ్చిమిర్చి, మిల్లెట్ రోటీని తింటారు. ఇది రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా చలికాలంలో శరీర అవసరాలను తీర్చే అనేక గుణాలు, పోషకాలు శనగపప్పులో ఉన్నాయి. పప్పుకూరలు తినడం ద్వారా మన శరీరం లోపలి నుండి వెచ్చగా ఉంటుంది. ఇది జలుబు, దగ్గు వంటి సమస్యల నుంచి మనలను కాపాడుతుంది. అంతే కాకుండా శనగలో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్, విటమిన్ సి, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఆకుకూరలు తినడం వల్ల ఏయే వ్యాధులు నయమవుతాయో తెలుసుకుందాం. పీచు, ప్రొటీన్లు పచ్చిమిర్చిలో సమృద్ధిగా లభిస్తాయి. ఇది మలబద్ధకం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. పచ్చిమిర్చిలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది పేగు కార్యకలాపాలను నిర్వహించడంలో, మలబద్ధకం సమస్యను తగ్గిం చడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా పచ్చిమిర్చిలో ప్రొటీన్లు కూడా పుష్కలంగా లభించడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారం మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఆకుకూరల్లో విటమిన్ సి అనే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేసే యాంటీ ఆక్సిడెంట్లు. విటమిన్ సి చాలా ముఖ్యమైన పోషకం. ఇది మన రోగనిరోధక



శక్తిని పెంచుతుంది. శరీరం అంటువ్యాధులు, వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు శరీరం రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి కూడా పని చేస్తాయి. ఐరన్, ఫోలిక్ యాసిడ్ అనే రెండు ముఖ్యమైన పోషకాలు శనగపప్పులో ఉంటాయి. ఇవి రక్తహీనత వంటి రక్త సంబంధిత వ్యాధులను నివారిస్తాయి. ఇనుము మన శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం, ఇది హిమోగ్లోబిన్ తయారు చేయడంలో సహాయపడుతుంది. హిమోగ్లోబిన్ ఎర్ర రక్త కణాలలో కనిపిస్తుంది. శరీరంలోని అన్ని కణజాలాలకు ఆక్సిజన్‌ను అందిస్తుంది. ఐరన్ లోపం వల్ల రక్తహీనత వస్తుంది.

### ట్రెండీ ఫీచర్లతో పవర్‌ఫుల్

# స్మార్ట్‌వాచ్.. ధర ఎంతంటే..




ఇటీవల కాలంలో స్మార్ట్ వాచ్ ఒక ట్రెండీ గ్యాడ్జెట్ గా మారిపోయింది. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ స్మార్ట్ వాచ్ లను వినియోగిస్తున్నారు. ముఖ్యంగా అందులో ఉంటున్న ఫిట్ నెస్, హెల్త్ ఫీచర్లు బాగా ఉపయుక్తంగా మారుతున్నాయి. ఈ క్రమంలో అనేక కంపెనీలు స్మార్ట్ వాచ్ లను లాంచ్ చేస్తున్నాయి. వాటిల్లో హెూం బ్రాండ్లతో పాటు అనేక ఇంటర్నేషనల్ బ్రాండ్లు కూడా ఉంటున్నప్పటికీ.. ప్రోమేట్ ఎక్స్ వాచ్ బీ2 అనే స్మార్ట్ చాలా కొత్తగా కనిపిస్తోంది. ఇటీవలే లాంచ్ అయిన ఈ కొత్త స్మార్ట్ వాచ్ 2.01 అంగుళాల డిస్ప్లేతో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ స్మార్ట్ వాచ్ రూ. 2,499గా ఉంది. ఇంత ధర దీనికి పెట్టొచ్చా? దీనిలోని ప్లస్ లు ఏంటి? మైనలు ఏంటి? ఫీచర్లు ఎలా ఉన్నాయి? తెలుసుకుందాం రండి.. స్మార్ట్ వాచ్ బ్లూ, బ్లాక్ గ్రాఫైట్ రంగుల్లో అందుబాటులో ఉంది. ఇది సొగసైన, స్లిమ్‌గా డిజైన్ ను కలిగి ఉంది. ఇది చాలా లైట్ వెయిట్లో మాత్రమే ఉంటుంది. స్ట్రాప్ మృదువుగా, ఏ మణికట్టుకు సరిపోయేంత పెద్దదిగా ఉంటుంది. ఇది 2.01-అంగుళాల టీఎఫ్టీ డిస్ప్లేతో వస్తుంది. ఇది 240%శ%296 రిజల్యూషన్, 500 నిట్స్ గరిష్ట ప్రకాశాన్ని కలిగి ఉంది. డిస్‌ప్లే తగినంత ప్రకాశవంతంగా ఉంటుంది. బహిరంగ వినియోగానికి కూడా అనుకూలంగా ఉంటుంది. సన్నని బెజెల్స్ ఉన్నాయి. ఈ వాచ్లో వ్యక్తుల ప్రతి కార్యాచరణను ట్రాక్ చేయడానికి 123ం విభిన్న స్పోర్ట్స్ మోడ్‌లను కలిగి ఉంటుంది. స్మార్ట్ వాచ్ ఎక్కువగా కచ్చితమైన కొలమానాలను అందిస్తుంది. ఇది హార్ట్ రేట్ సెన్సార్, పెడోమీటర్ సెన్సార్, బ్లడ్ ఆక్సిజన్ లెవెల్ సెన్సార్, స్లీప్ ట్రాకర్ వంటి హెల్త్ సెన్సార్‌లను కలిగి ఉంటుంది. స్లీప్ ట్రాకర్ నిద్ర నాణ్యత, డీప్ స్లీప్ రేషియో, వేక్-అప్‌ల సంఖ్య వంటి తగినంత వివరాలను అందిస్తుంది. అయితే రక్తపోటును పర్యవేక్షించడానికి మెడికల్-గ్రేడ్ పరికరాలను ఉపయోగించడం ఎల్లప్పుడూ మంచిదని గుర్తుంచుకోవాలి. ఈ ప్రోమేట్ ఎక్స్ వాచ్ బీ2 ఐపీ67 రేటింగ్ తో వస్తుంది. నీరు, ధూళిని తట్టుకోగలగుతుంది. ఈ స్మార్ట్ వాచ్ 200 కంటే ఎక్కువ వాచ్ ఫేస్‌లను కలిగి ఉంటుంది. కాబట్టి వినియోగదారులు వారి మానసిక స్థితి, వస్త్రధారణకు సరిపోయేలా ప్రతిరోజూ కొత్త వాచ్ ఫేస్‌ను సులభంగా కనుగొనవచ్చు. ఇది మృదువైన నావిగేషన్ కోసం పూర్తిగా ఫంక్షనల్ తిరిగే క్రౌన్ ను కలిగి ఉంటుంది. అలాగే, ఇన్‌బిల్ట్ మైక్, స్పీకర్ మంచి కాలింగ్ అనుభవాన్ని అందిస్తాయి. బ్లూటూత్ 5.2 సాంకేతికత స్మార్ట్‌వాచ్ జత చేయడం సాఫీగా చేస్తుంది. అన్ని బాహ్య పరికరాలతో మంచి కనెక్టివిటీని అందిస్తుంది. ఇది చాలా మంచి బ్యాటరీని కలిగి ఉంది. మితమైన వినియోగంతో 3-4 రోజులు సులభంగా ఉపయోగించవచ్చు. అయితే, ఎల్లప్పుడూ ఆన్‌లో ఉండే డిస్‌ప్లే ఫీచర్ దీనిలో లేదు.

### పరగడుపున తేనెలో నానబెట్టిన వెల్లుల్లి తింటే

# శరీరంలో ఏమి జరుగుతుందో తెలుసా?



ఈ మధ్య కాలంలో వచ్చే సమస్యలను తగ్గించుకోవటానికి ఇంటిలో సహజసిద్ధంగా దొరికే పదార్థాలను ఉపయోగించవచ్చు. ముఖ్యంగా ఈ సీజన్ లో వచ్చే సమస్యలను తగ్గించటానికి తేనె, వెల్లుల్లి చాలా అద్భుతంగా పనిచేస్తాయి. వెల్లుల్లి, తేనె రెండు మన ఆరోగ్యానికి ఎంతో మేలును చేస్తాయి. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. అదే వెల్లుల్లి, తేనె కలిపి తీసుకుంటే ఊహించని ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. వెల్లుల్లి, తేనె మిశ్రమం ఎలా తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని ఏ సమయంలో తీసుకుంటే మంచిదో చూద్దాం. ఉదయం పరగడుపున తీసుకుంటే మంచిది. అయితే గ్యాస్ సమస్య ఉన్నవారు పరగడుపున అసలు తీసుకోకూడదు. గ్యాస్ సమస్య ఉన్నవారు ఉదయం బ్రేక్ ఫాస్ట్ అయ్యిన అరగంట తర్వాత తీసుకోవచ్చు. వెల్లుల్లి, తేనె రెండూ పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. దీని వల్ల మన శరీరం ఎలాంటి వ్యాధినైనా తట్టుకోగలిగే విధంగా రూపు దిద్దుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ మరింత పటిష్టమవుతుంది. ప్రధానంగా బాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు దరి చేరవు. వెల్లుల్లి, తేనె మిశ్రమం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టకుండా చూస్తుంది. పేరుకుపోయే కొవ్వును కూడా తొలగిస్తుంది. దీంతో వివిధ రకాల గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు కూడా వెల్లుల్లి, తేనె మిశ్రమంలో ఉన్నాయి. దీంతో ఇది శరీరంలో ఏర్పడే నొప్పులు, వాపులను తగ్గిస్తుంది. జీర్ణాశయ సంబంధ సమస్యలు దూరమవుతాయి. డయేరియా, అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను నయం చేసుకోవచ్చు. పెద్ద పేగులో ఏర్పడే ఇన్‌ఫెక్షన్లకు అడ్డుకట్ట వేయవచ్చు. జలుబు, ఫ్లూ జ్వరం, సైనస్ వంటి అనారోగ్యాలను నయం చేసుకోవచ్చు. ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. దెబ్బలు, కాలిన గాయాలు, పుండ్లు వంటివి వెంటనే తగ్గిపోతాయి. శ్వాస కోశ సమస్యలతో బాధ పడుతున్న వారికి ఉపశమనం లభిస్తుంది.

# త్వరలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం..!

దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలు ఏడాది కాలంగా మారకుండా స్థిరంగా కొనసాగుతోన్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా.. దేశీయంగా మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. దీంతో పెట్రోలియం కంపెనీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. కానీ సామాన్యుడి భారం కొనసాగుతోంది. అందుకే తగ్గిన ధరల ప్రయోజనం వినియోగదారులకు అందించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తగ్గిన ముడి చముర ధర కారణంగా పెట్రోల్‌పై లీటరుకు రూ. 17, డీజిల్‌పై లీటరుకు ?3-4 లాభాన్ని పొందుతున్నాయి. నివేదిక ప్రకారం, చమురు మంత్రిత్వ శాఖ ఇప్పటికేముడి, రిటైల్ ధరల పరిస్థితులపై చర్చించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలుఇప్పుడు లాభాలను ఆర్జిస్తున్నందున, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించడానికి ప్రభుత్వం ఈ విషయంపై చర్చలు ప్రారంభించిందని నివేదిక పేర్కొంది. ప్రస్తుత ముడి చమురు ధరల పరిస్థితిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ, చమురు మంత్రిత్వ శాఖ చర్చిస్తున్నాయి. గత మూడు త్రైమాసికాల్లో బలమైన లాభాల కారణంగా,మొత్తం నష్టాలు తగ్గాయి. అనే మూడు ఉమ్మడి లాభం గత



త్రైమాసికంలో రూ. 28,000 కోట్లుగా ఉందని నివేదిక పేర్కొంది. అండర్ రికవరీ ముగిసినందున, వినియోగదారులు కూడా ప్రయోజనాలను పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరల తగ్గినట్ల యితే దేశంలో ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది. భారత్ ముడి చమురుపై ఆధారపడిన దేశంగా ఉంది. భారత ప్రభుత్వం ప్రత్యమ్నా యలపై దృష్టి సారిస్తున్నప్పటికీ చమురు దిగుమతి మాత్రం తగ్గడం లేదు.

# ఎండు ద్రాక్ష నమ్మలేని నిజాలు..

మన శరీరంలో రక్తం తగ్గినప్పుడు కొందరు ద్రాక్ష రసాన్ని తాగమని చెబుతూ ఉంటారు. అయితే అన్నిసార్లు ద్రాక్ష రసాన్ని తీసుకోవడం లేదా అన్ని వేళల్లో తీసుకోవడం కొంతమందికి కుదరకపోవచ్చు.. మరికొందరికి ద్రాక్ష రసం కూడా పడదు.. అలాంటి వాళ్ళు ఎండు ద్రాక్ష తినడానికి మొగ్గు చూపుతారు. నిజానికి ఎండు ద్రాక్షల్లో మన ఆరోగ్యానికి ఉపయోగపడే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. అయితే వాటిని ఎలా తీసుకోవాలి. రోజుకి ఎంత మోతాదులో తీసుకోవాలి. ప్రతిరోజు ఎండు ద్రాక్ష తీసుకోవడం వల్ల మన శరీరంలో ఎటువంటి మార్పులు జరుగుతాయి అని పూర్తి వివరాలు చూద్దాం.. ఎండు ద్రాక్షాలు ఒక బెస్ట్ ఆంటీ ఆక్సిడెంట్ గా పని చేస్తాయి. ఇంకా ఈ ఎండు ద్రాక్షాలను పరిమితంగా తింటే ఫ్యాట్ కొలెస్ట్రాల వంటి సమస్యలు కూడా దరిచెరవు. ఎండు ద్రాక్షాలు అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఎండు ద్రాక్షాలు ఐరన్ పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అంతేకాదు ఎండు ద్రాక్షాలు నేచురల్ షుగర్స్ అత్యద్భుతంగా ఉన్నాయి. ఎండు ద్రాక్షలో కూడా వివిధ రకాలు ఉంటాయి. వాటిలో గోల్డెన్ కలర్ వి గ్రీన్ కలర్ వి అలాగే బ్లాక్ కలర్ వి ఇలా దొరుకుతూ ఉంటాయి. మీరు ఏది తీసుకున్నా పోషకాలు ఒకేలా ఉంటాయి. ఈ ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల కార్బోహైడ్రేట్లు నాచురల్ షుగర్లతో ఎండు ద్రాక్షాలో నిండు ఉంటాయి. కాబట్టి ప్రతిరోజు కొన్ని ఎండు ద్రాక్షాలు తినడం వల్ల మన శరీరానికి కావాల్సినంత శక్తి అందుతుంది. అంటే ఇన్స్టెంట్గా శక్తి వస్తుంది. ఇక బరువు తగ్గాలి అనుకునే వారికి ఎండు ద్రాక్షాలు మంచి ఆప్షన్ ఇవి ప్రతిరోజు తింటే బరువు తగ్గుతారు. కాబట్టి మీరు బరువు తగ్గడానికి ఏమైనా డైటింగ్ చేస్తుంటే మీ డైకిషన్ లేదా మీ డాక్టర్ సలహా మేరకు



ఎండు ద్రాక్ష కూడా మీ డైట్ లో చేర్చండి. ఎండు ద్రాక్షాలు వంటల్లో వాడుతూ ఉంటారు. కొంతమంది నేరుగా తింటూ ఉంటారు. వీటికంటే కూడా నీటిలో నానబెట్టి తినడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు పొందుకోవచ్చు. నీటిలో నానబెట్టిన ఎండు ద్రాక్షాలు తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి. దీనికి ఏం చేయాలి అంటే ఒక ఎనిమిది నుండి 10 ఎండుద్రాక్షలను శుభ్రంగా వాష్ చేసి ఒక గ్లాసు గాని ఒక చిన్న గిన్నెలో గాని వేసి నీళ్లు పోసి నాన్ననివ్వండి. వీటిని ఉదయం మిక్సీలో వేసి గ్రైండ్ చేసుకుని పాలలో కలుపుకుని తాగొచ్చు. లేదా నమిలి తినడం వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. అలా నమిలి తిన్న తర్వాత ఈ నీటిని పడబోయకండి. పరగడుపున ఈ నీటిని తాగితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందుకుంటారు. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల బ్యాక్టీరియా మరియు ఇతర ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. ఎండుద్రాక్షలో క్యాల్షియం మరియు మైక్రో న్యూట్రిషన్లు అధికంగా ఉంటాయి.

# పదేళ్లు మదుపు చేస్తేనే లాభాలు



భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉంటోంది. కంపెనీల ఆదాయాలు బలంగా కొనసాగుతూనే ఉన్నాయి. మార్కెట్‌కు ఇవి మూలాధారాలు. అందుకే, ప్రస్తుతం సూచీల్లో వృద్ధి కనిపిస్తోంది. ఈక్విటీల్లోకి దేశీయ పెట్టుబడిదారుల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. వీటికి అంతర్జాతీయ పెట్టుబడులూ కలుస్తున్నాయి. రాబోయే కాలంలో కొంత అస్థిరత కనిపించే అవకాశాలను తోసిపుచ్చలేం. కానీ, ఇది అంత ప్రతికూల ప్రభావాన్ని చూపకపోవచ్చు. మార్కెట్‌లో ఎప్పుడు పెట్టుబడి పెడుతున్నామన్నది ముఖ్యం కాదు. ఎంత సమయం కొనసాగుతున్నామన్నదే ఎప్పుడూ విజయాన్ని అందిస్తుంది. మార్కెట్ ఎప్పుడూ కొన్ని దశల్లో ఉంటుంది. పతనం, వృద్ధి అనేది ఇక్కడ సర్వసాధారణం. కనీసం 5 ఏళ్లకు మించి పెట్టుబడులు కొనసాగించాలి. 10 ఏళ్ల దీర్ఘకాలానికి మదుపు చేసినప్పుడే మంచి లాభాలు ఆర్జించేందుకు అవకాశాలు అధికంగా ఉంటాయన్న సంగతిని మదుపరులు గుర్తుంచుకోవాలి. భారతీయ ఆర్థిక వ్యవస్థ బలమైన మూలాల్ని మర్చిపోవద్దు. దీర్ఘకాలిక పెట్టుబడుల్లో ఈక్విటీలు ఎప్పుడూ ప్రత్యేకమే. పెట్టుబడిదారులు స్వల్పకాలిక లాభాల కోసం చూడకుండా, సాధ్యమైనంత ఎక్కువ కాలం కొనసాగినప్పుడే మంచి ఫలితాలు అందుకోవచ్చు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు ఎప్పుడూ భౌగోళిక, ఆర్థిక అస్థిరతలు ప్రమాదంగానే ఉంటాయి. స్థానికంగా మాత్రమే ప్రభావం చూపే అంశాలకు మార్కెట్లు పెద్దగా స్పందించవు. వీటి విషయంలో అప్రమత్తంగా వ్యవహ రించాలి. కొన్ని పరిస్థితుల్లో సూచీల్లో దిద్దుబాటు కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు పెట్టుబడి అవకాశాన్ని మార్కెట్ ఇచ్చిందని గమనించాలి. దీర్ఘకాలంలో సంపదను సృష్టించేందుకు మ్యూచువల్ ఫండ్ల పెట్టుబడులు ఒక మంచి మార్గమని మదుపరులు విశ్వసిస్తున్నారు.

# మిల్లెట్స్ ఎవరైనా తినొచ్చా? ఈ విషయాలు తెలుసుకోండి!



సాధారణంగా ప్రతి మనిషికి రోజుకి 38 గ్రాముల ఫైబర్ కావాలి. సిరిధాన్యాలు లేదా మిల్లెట్స్.. ఎక్కువ ఫైబర్ కలిగి ఉండే ఫుడ్స్. అందుకే మిల్లెట్స్ తింటే రోజుకు అవసరమయ్యే ఫైబర్ లభిస్తుంది. అలాగే వీటిలో ఐరన్, క్యాల్షియం, పొటాషియం, జింక్, మెగ్నీషియం, సెలీనియం, సోడియం వంటి ఖనిజాలతో పాటు 12 శాతం ప్రోటీన్ కూడా ఉంటుంది. ఒక కప్పు సిరి ధాన్యాల నుంచి రోజుకు అవసరమైన మాంగనీస్ 33%, ట్రిప్టోఫాన్ 32%, మెగ్నీషియం 27%, ఫాస్పరస్ 24% లభిస్తాయి. వరి, గోధుమల కన్నా ఎన్నో రెట్లు అధికమైన పోషక విలువలు వీటిలో ఉంటాయి. మిల్లెట్స్..కొద్దికొద్దిగా చిన్న మొత్తాలలో గ్లూకోజ్‌ని రక్తంలోకి వదులుతాయి. అంతేకాకుండా కొన్ని రకాల చర్మ రోగాలకు, కిడ్నీ సమస్యలకు, బీపీ, నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఆస్తమాను నివారించడంలో కూడా దోహదపడుతాయి. కాబట్టి వీటిని ఎవరైనా తినొచ్చు. సాధారణంగా ఇవి పడకపోవడం అంటూ ఉండదు. రెగ్యులర్‌గా తినే అన్నం నుంచి వీటికి మారడం వల్ల కొంతమందికి జీర్ణం అవ్వడం కష్టం గా ఉండొచ్చు. డయేరియా ఉన్న వారికి ఒక్కోసారి పడకపోవచ్చు. స్కిన్ ఎలర్జీస్ ఉన్నవారికి కూడా కొన్నిసార్లు ఇవి పడకపోవచ్చు. అలాంటి వాళ్లు రెండు రోజులకొకసారి, వారానికొకసారో తినడం మంచిది. పేగుల్లో సమస్యలు ఉన్నవారికి ఆహారాన్ని శోషించుకునే రేటు తక్కువగా ఉంటుంది. అలాంటివాళ్లు డాక్టర్ల సలహా మేరకు వీటిని తీసుకోవాలి. రెండు సంవత్సరాలలోపు పిల్లలకు అరుగుదల తక్కువగా ఉంటుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 **SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**